# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - మంగళవారం 15 ఏప్రిల్ 2025 ‖ సంపుటి: 9 ‖ సంచిక: 108 ‖ పేజీలు:12 ‖ వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## హర్రాస్‌కు గోల్కొండ బ్లూ డైమండ్



రూ. 430 కోట్ల ధర పలకొచ్చని అంచనా

2



బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రేవంత్

## అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తెలంగాణ కల సాకారం

### ఆయన స్ఫూర్తితోనే సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నం: రేవంత్

హైదరాబాద్, మనం బ్యూరో: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నదని పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికే ఆదర్శమనీ, ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ధరణి ప్రజలను పీడించింది

## అందుకే.. భూ భారతి తీస్కొచ్చినం

- బీఆర్ఎస్ సర్కార్ చట్టాలను తమ చుట్టాలుగా మార్చుకుంది
- మనిషికి ఆధార్ ఎలాగో భూమికి భూధార్ అలాగ.. ప్రతీ భూమికీ కార్డు ఇస్తం
- చట్టాలు చేసేంత వరకే మా బాధ్యత... అమలు చేయాల్సింది రెవెన్యూ ఉద్యోగులే
- భూ భారతి పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేసిన సీఎం రేవంత్

ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే ధరణిని పక్కనపడేశాం : మంత్రి పొంగులేటి

2

## భూ భారతి చట్టంపై సంపూర్ణ అవగాహన ఉండాలె

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రతీ నియోజకవర్గంలో ప్రత్యేకాధికారి
- జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే లబ్ధిదారుల జాబితా
- రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలె
- కలెక్టర్లతో సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2

### మీ సమాచారం నా దగ్గరుంది

కలెక్టర్లకు సీఎం సీరియస్ వార్నింగ్

## ఎస్సీ వర్గీకరణ అమలు షురూ

- కేటగొరైజేషన్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ రికార్డు
- ఉద్యోగాల భర్తీపై త్వరలో నిర్ణయం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మనం బ్యూరో: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు జీవో విడుదలైంది. సోమవారం డా. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని న్యాయ శాఖ దీనికి ...మిగతా 2లో



జీవో కాపీని సీఎం రేవంత్‌కు అందజేస్తున్న ఉత్తమ్, షమీమ్ అక్తర్. చిత్రంలో పొన్నం, దామోదర, పొంగులేటి

## గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల భద్రతకు చట్టం

- ముసాయిదా బిల్లు రూపొందించాలంటూ సీఎం ఆదేశం
- బీమా, ఇతర హక్కులు కల్పించేలా ఉండాలని సూచన



హైదరాబాద్, మనం బ్యూరో: గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు భద్రత కల్పించే బిల్లు ముసాయిదాను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, సలహాలు ...మిగతా 2లో

## ఎమర్జెన్సీ విధించిన ఘనత కాంగ్రెస్‌దే

- రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే రాహుల్ ఒక్క పేజీ కూడా చదవలే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యంగ్యం



హైదరాబాద్, మనం బ్యూరో: భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ విధించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు ఎదురుతిరిగి ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రాజ్యాంగం ...మిగతా 2లో

## హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్

### 25, 26 తేదీల్లో శిఖరాగ్ర సమావేశం

- పారిశ్రామిక వేత్తలు, మంత్రులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, పౌర సమాజ నాయకుల హాజరు
- బాండుంగ్ సదస్సు 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'జస్టిస్' థీమ్‌తో జరుగనున్న ఈ భేటీలో తెలంగాణ డెవలప్‌మెంట్ విజన్‌పై ప్రెజెంటేషన్ ఇవ్వనున్న సీఎం రేవంత్





హైదరాబాద్, ఏప్రిల్ 14: ప్రపంచ మేధావులకు, వివిధ దేశాల నాయకులకు మధ్య సార్వత్రిక చర్చలకు వేదికగా నిలిచే భారత్ సమ్మిట్- 2025ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుంది. ఈ మేరకు మంగళవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఉప ముఖ్యమంత్రి భట్టి , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ , ఏఐసీసీ నాయకులు సల్మాన్ ఖుర్షీద్, మీనాక్షి నటరాజన్, గుర్దీప్ సప్పల్, శామ్ పిట్రోడా తదితరుల సమక్షంలో సమ్మిట్ వివరాలను వెల్లడించారు. అనంతరం లోగో ఆవిష్కరించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఈ నెల 25,26 జరగనున్న ఈ సమ్మిట్‌లో తెలంగాణ ప్రభుత్వం సమృద్ధ భారత్ ఫౌండేషన్ తో కలిసి నిర్వహిస్తోంది. ఈ సమ్మిశిఖరాగ్ర ...మిగతా 2లో

## అన్నదాతకు అపార నష్టం



### మార్కెట్లలో వరదలకు కొట్టుకుపోయిన ధాన్యం

- పంట నష్టంపై ప్రభుత్వ సర్వే
- పరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులు
- తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు
- పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయన్న వాతావరణ శాఖ





హైదరాబాద్, మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలు అన్నదాతలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. అరుగాలం చేమటోడ్చి పండించిన పైరు.. చేతికి అందివచ్చిన పంట నేలపాలైంది. మరో వైపు మార్కెట్లకు తీసుకొచ్చిన ధాన్యం వరదల్లో కొట్టుకుపోయింది. ఇంకోవైపు కోతకు వచ్చిన పంటను వడగళ్ల వాన దెబ్బతీసింది. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు తెలంగాణలోని జనగామ, సిద్దిపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సుమారు పది వేలకు పైగా ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో మామిడికాయలు, నిమ్మ, బత్తాయి కాత నెలపాలవగా.. అత్యంత ఎక్కువగా, వరి ధాన్యం గింజలు రాలిపోయాయి. ...మిగతా 2లో

## నేడు సీఎల్పీ

### భూ భారతి, సన్న బియ్యం, ఇందిరమ్మ, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై చర్చ

హైదరాబాద్, మనం బ్యూరో: కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం (సీఎల్పీ) మంగళవారం జరుగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ,ఎస్టీ వర్గీకరణపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారం ఇచ్చారు.

## అడవులపైకి బుల్డోజర్లు

ఇదే.. కాంగ్రెస్ పాలన అంటూ హర్యానాలో మోడీ విమర్శలు

2



## అమెరికాకు కీలక ఎగుమతులు నిలిపేసిన చైనా

### ముదురుతున్న ట్రేడ్ జంగ్

బీజింగ్, ఏప్రిల్ 14: అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమైంది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతో పశ్చిమ దేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురుకానున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలను చైనా రూపొందిస్తోంది. అప్పటి వరకు చైనా పోర్టుల నుంచి మాగ్నెట్ల ఎగుమతులను నిలిపివేశారు. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కొన్ని కంపెనీలకు శాశ్వతంగా వీటి సరఫరా నిలిచిపోనుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్యయుద్ధానికి ప్రతి స్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ...మిగతా 2లో

### వాణిజ్య యుద్ధంలో విజేతలెవరూ ఉండరు



బీజింగ్, ఏప్రిల్ 14: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వేస్తున్న సుంకాల నేపథ్యంలో ఆగ్నేయాసియా దేశాల సందర్శనలో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్పింగ్ వియత్నాంలో పర్యటిస్తున్నారు. అమెరికా-చైనా మధ్య తీవ్రస్థాయిలో వాణిజ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ తరుణంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పొరుగుదేశాల స్నేహం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దానిలో భాగంగా తాజాగా ఆగ్నేయాసియా ...మిగతా 2లో

### కారు డోర్లు లాక్..

## ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో విషాదం



హైదరాబాద్, మనం ప్రతినిధి: కారు డోర్లు లాక్ అయి.. ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి చేందిన అత్యంత హృదయ విధారక విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో చోటుచేసుకుంది. కారు డోర్లు లాక్ అవడంతో అందులో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు ఊపిరాడక మృతి చెందారు. దామరగిద్దకు చెందిన తన్మయశ్రీ (5), అభినయశ్రీ (4) అక్కాచెల్లెళ్ల పిల్లలు. వారు ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లగా, డోర్లు లాక్ పడ్డాయి. ఈ విషయాన్ని ఎవరూ గమనించలేదు. కారులోపల ఊపిరాడక ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఎంతసేపటికీ చిన్నారులు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వారి కోసం వెతికారు. అ తర్వాత కారులో చూద్దామని వచ్చి చూడగా.. అప్పటికే అపస్మారక స్థితిలో ...మిగతా 2లో

# ధరణి ప్రజలను పీడించింది

హైదరాబాద్, మనం బ్యూరో: గత ప్రభుత్వం చట్టాలు మార్చి కొందరికి చుట్టాలుగా మార్చింది. మన చట్టం పేదలకు బంధువుగా ఉండాలి. భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి పండగ వాతావరణంలో భూ భారతిని ప్రజలకు అంకితం చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తెచ్చిన ధరణి తెలంగాణ ప్రజలకు పీడకలగా మారింది. రెవెన్యూ సిబ్బందిపై నెపం వేసి లబ్ది పొందాలని చూశారు. భూమి కోసమే ఉద్యమాలు వచ్చాయి. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి పోర్టల్‌ను సీఎం సోమవారం శిల్పకళావేదికలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయనీ, జల్ జంగల్ జమీన్ నినాదంతో కుమ్రం భీమ్ పోరాడితే భూమి కోసం భుక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. కలెక్టర్ ప్రతీ గ్రామంలో రెవెన్యూ సదస్సులు పెట్టాలి. సమస్యలు పరిష్కారం చేయాలి. చట్టాలు చేసేంత వరకే ప్రభుత్వం బాధ్యత. అమలు చేసేది రెవెన్యూ అధికారునని స్పష్టం చేశారు. అందుకే మీ సమక్షంలో భూ భారతి పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామనీ, రెవెన్యూ సిబ్బందిని మేం సంపూర్ణంగా విశ్వసిస్తామన్నారు. దొంగలు ఉంటే వాళ్ల పట్ల కఠినంగా ఉంటాం. మీకు సోదరుడిగా ఉంటా. మేము చేసే తప్పులకు మిమ్మల్ని దోషులుగా చేసే పనికి నేను వ్యతిరేకం. అక్కడో ఇక్కడో కొద్ది మంది తప్పులు చేసే వాళ్లు ఉంటారు. వాళ్ల పట్ల కఠినంగా ఉంటా. గత ముఖ్యమంత్రి మిమ్మల్ని దోషులుగా చిత్రీకరించారు. ఇలాంటి వాళ్లను సమాజానికి దూరంగా ఉంచండని రెవెన్యూ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ల ఆత్మ గౌరవమే ప్రభుత్వ ఆత్మ గౌరవమనీ, మేం...మీరు వేరు కాదు. తెలంగాణలో రైతులు రెవెన్యూ సిబ్బంది రెండు కళ్ల లాంటి వారని పేర్కొన్నారు. మనిషికి ఆధార్ ఎలాగో భూమికి భూదార్ అలాగనీ, ప్రతీ భూమికీ కార్డు ఇస్తామని వెల్లడించారు. కొలతలు వేసి సరిహద్దులు గుర్తిస్తాం. తెలంగాణ హద్దునే నిర్ణయించిన రెవెన్యూ వాళ్లు, భూముల హద్దులు గుర్తించలేరా... మనం ఏ తప్పు చేయొద్దు రైతులు మనం ఊరికి వెళ్తే ఇంత భోజనం పెట్టి పంపేలా పని చేయండని సూచించారు. కలెక్టర్లు ప్రతీ మండలం పర్యటించాల్సిందే. అందరి సహకారం తీసుకుని పనిచేయండని పేర్కొన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను సైతం తొలగించిందనీ, రెవెన్యూ సిబ్బందిని కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందన్నారు. తొలుత ప్రయోగాత్మకంగా ఈ పోర్టల్‌ను మూడు మండలాల్లో అమలు చేస్తామనీ, జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పోర్టల్‌ను అమలు చేస్తామన్నారు. రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారన్నారు. గత ప్రభుత్వం రైతులకు కంటిమీద కునుకు లేకుండా ధరణి చట్టం చేసిందని విమర్శించారు. ధరణి అరాచకాల ఫలితం 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిందని పేర్కొన్నారు. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే ధరణిని పక్కనబడేశామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## భూ భారతి చట్టంపై సంపూర్ణ అవగాహన ఉండాలి

హైదరాబాద్, మనం బ్యూరో: రాష్ట్రంలోని రైతులు, సామాన్య ప్రజల భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ధరణి స్థానంలో ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ప్రతీ మండలంలో ఈ చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సులకు కలెక్టర్లు తప్పనిసరిగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఎంసిహెచ్‌ఆర్‌డిలో జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, తాగునీటి సరఫరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజ నర్సింహ్మ, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కేకే, షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేయాలనీ, ఇందుకోసం నియోజకవర్గానికో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని పేర్కొన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతనే తుది లబ్దిదారుల జాబితా ప్రకటించాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలన్నారు. నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలనీ, ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదన్నారు. ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగు నీటి సరఫరాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు ఆదేశించారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు షురు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈనెల 8న దీనికి సంబంధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రభుత్వం పంపించగా అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో 15 ఉప కులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అధికారికంగా అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు. కాగా, ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల అనంతరం కమిటీ చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.

ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవో విడుదల కావడంతో అధికారికంగా అమలులోకి వచ్చినట్లయిందన్నారు. ఎస్సీ వర్గీకరణ తొలి కాపీని సీఎం రేవంత్‌కు అందజేశామన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏ పార్టీ ముందుకు తీసుకువెళ్లలేదనీ, కేవలం అసెంబ్లీలో చర్చకు మాత్రమే పెట్టారనీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులోకి తీసుకొచ్చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు తరువాత ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ వేయమని చెప్పామనీ, ఆ విధంగానే ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. మంగళవారం క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమై ఉద్యోగ భర్తీపై నిర్ణయం తీసుకుంటామనీ, షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదిక మేరకే రిజర్వేషన్ల కల్పిస్తున్నామన్నారు. రాబోయే జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ పెంచుతామన్నారు. వాటన్నింటికీ వర్గీకరణ వర్తిస్తుందనీ, జీవో నం.29 ప్రకారం రోస్టర్ పాయింట్స్ కేటాయింపు ఉంటుందన్నారు. ఈ చారిత్రక ఘట్టంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## మీ సమాచారం నా దగ్గరుంది

హైదరాబాద్,మనం బ్యూరో: భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి సరఫరాపై సమీక్ష సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇంకా చాలా మంది కలెక్టర్లు రెగ్యులర్ వర్క్ షీట్ పంపడం లేదనీ, క్షేత్ర స్థాయిలో విజిట్‌కు వెళ్లడం లేదని చురకలు అంటించారు. ఎన్నిసార్లు చెప్పినా కొంతమంది కలెక్టర్లు తమ పద్ధతి మార్చుకోవడం లేదు...అలాంటి వాళ్లు సీఎస్‌ని కలిసి మేము గ్రౌండ్ వర్క్ చేయలేం అని రిపోర్ట్ చేయండి. ఏసీ కింద పని చేస్తాం అంటే ఇక్కడ పోస్టింగ్ ఇస్తాం అని ఘాటుగా మందలించారు. కలెక్టర్లు ఎవరేం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందనీ, ఇప్పటికైనా కలెక్టర్లు పద్దతి మార్చుకుని ప్రభుత్వ పథకాలు విజయవంతం కావడానికి క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు.

## గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల భద్రతకు చట్టం

(మొదటి పేజీ తరువాయి)

పరిగణనలోనికి తీసుకుని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవర్లు, ప్యాకేజ్ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది పనిచేస్తున్నారనీ, వీరి భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోనే తొలిసారిగా గిగ్ వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షలు ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## అడవులపైకి బుల్డోజర్లు



హైదరాబాద్, మనం ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించారు. హర్యానాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉందని విమర్శించారు. ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు.

## అన్నదాతకు అపార నష్టం

(మొదటి పేజీ తరువాయి)

గత నెల చివరి వారం నుంచి రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాల కారణంగా దాదాపు 50 వేలకు పైగా ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక సమర్పించింది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెలాఖరు నుంచి ఈ నెల 2 వరకు కురిసిన వర్షాల కారణంగా 8 వేలకు పైగా ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని పేర్కొంది. అయితే, వర్షాల కారణంగా.. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 2 తర్వాత కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు సంబంధించి అధికారులు ప్రస్తుతం సర్వే చేస్తున్నారు. ఈ నివేదిక అందాక ఈ నెల 25న పరిహారం ప్రకటించే అవకాశం ఉంది. కాగా, ఈ నెలాఖరు వరకు వార్షాలు కురుస్తాయని.. రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించింది.

**కన్నీరుమున్నీరైన రైతు బానోత్ వీరన్న..**

ఇటీవల కురిసిన రాళ్ల వర్షం.. అన్నదాతకు తీరని, తీవ్ర నష్టం చేసిందని జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధర్మాపురం లక్ష్మణ తండాకు చేందిన రైతులు బానోత్ వీరన్న (వీరు)నాయక్ కు చేందిన 5 ఎకరాలు పోలంలోని కొసిన పంట కళ్లంలోనే ఉండగా.. భారీ వర్షానికి పూర్తీగా కొట్టుకుపోయిందని కన్నీరుమున్నీరయ్యారు. ఇక, అదే గ్రామానికి చేందిన రైతులు కిరణ్,సమ్మయ్య, సోమయ్య, చంద్రు, రేడ్యా, లింగ్యా,జంభా, హరిలాల్, సుధాకర్, సోమన్న, రవి, గుగులోత్ నిమ్మ నాయక్‌లు వడగండ్ల వర్షం దాటికి వరి గింజలు రాలిపోయి పంట పూర్తీగా నెలపాలైందని లబోదిబో మంటున్నారు. మరి కొందరివి చేతికొచ్చిన పంట, కొసి కుప్ప పెట్టగా, ఇంకొందరివి కళ్లాల్లో ఉన్న పంట వర్షం దాటికి మొత్తం కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అరుగాలం చేమటొడ్చి కష్టించి పండించిన పంట ఈ విదంగా నెల పాలవడం తమను పుట్టేడు దుఃఖంలో ముంచాయని వీరు నాయక్ కన్నీళ్ల పర్యంతమయ్యారు.

**మరో మూడు రోజుల పాటు వర్షాలు..**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. అదే సమయంలో, రానున్న మూడు రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వెల్లడించింది. రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## అమెరికాకు కీలక ఎగుమతులు నిలిపేసిన చైనా

(మొదటి పేజీ తరువాయి)

ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి బీజింగ్ వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం టారిఫ్‌లను ట్రంప్ విధించారు. వీటిని కాకుండా పర్మినెంట్ మాగ్నెట్ల, ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేశారు. ఈ లోటును భర్తీ చేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముదిరితే ఇలాంటి చర్యలు చేపడతామని బీజింగ్ ఎప్పటి నుంచో హెచ్చరిస్తోంది. చైనా తాజాగా చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపై ఉండనుంది. కీలక ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్‌లో చైనా తనకున్న శక్తిని ఆయుధంగా వాడుతోంది. దీంతోపాటు ఎక్స్‌పోర్టు లైసెన్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మ్మార్టిన్, టెస్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్ ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు.

## హర్రాస్‌కు గోల్కొండ బ్లూ డైమండ్

జెనివా, ఏప్రిల్ 14: ఒకప్పుడు భారతదేశ రాజుల దగ్గర ఉన్న అరుదైన వజ్రం 'గోల్కొండ బ్లూ'ను వేలం వేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇండోర్, బరోడా మహారాజుల విలువైన సంపదలో ఇదీ ఒకటి. 23.24 క్యారెట్ల విలువైన ఈ వజ్రాన్ని మే 14న జెనీవాలో జరిగే ''క్రిస్టీస్ మాగ్నిఫిసెంట్ జ్యువెల్స్'' సేల్‌లో వేలం వేయనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

ఇది దాదాపు రూ.430 కోట్ల వరకు ధర పలికే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దాని రాజ వారసత్వం, అసాధారణ రంగు, పరిమాణంతో 'ది గోల్కొండ బ్లూ' ప్రపంచంలోని అరుదైన నీలి వజ్రాలలో ఒకటిగా నిలిచిందని క్రిస్టీస్ ఇంటర్నేషనల్ జ్యువెలరీ హెడ్ రాహుల్ కడాకియా ఓ ప్రకటనలో తెలిపారు. ఇండోర్‌ను పరిపాలించిన మహారాజా యశ్వంత్ రావు హోల్కర్-2 వద్ద ఇది ఉండేది. 1923లో మహారాజా తండ్రి దీనిని ఓ బ్రాస్లెట్‌లో పొదిగించారు.

## హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

సమావేశానికి 100కు పైగా దేశాల నుంచి 450 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. పారిశ్రామిక వేత్తలు, మంత్రులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, పౌర సమాజ నాయకులతో పాటు 25 అంతర్జాతీయ థింక్ ట్యాంక్ల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ లు రెండు రోజులపాటు జరిగే సమ్మిట్ కు హాజరు కానున్నారు. అలీన దేశాల ఉద్యమానికి పునాది వేసిన చారిత్రాత్మక బాండుంగ్ సదస్సు 70వ వార్షికోత్సవం సందర్భంగా ఈ సమ్మిట్ జరుగుతోంది. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన న్యాయం అనే అంశంపై సమ్మిట్ ప్రధానంగా దృష్టి సారిస్తుంది.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారత్ సమ్మిట్ 2025 లోగో, థీమ్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. భారత్ సమ్మిట్ తెలంగాణకు ఒక మైలురాయి కానుందన్నారు. ఈ సమ్మిట్ ప్రపంచంలోని ప్రముఖ మేధావులను, ప్రగతిశీల పార్టీల ప్రతినిధులను, మంత్రులను, సెనేటర్లు, ఎంపీలను, అనేక పార్టీల అధిపతులను, ఒకే చోట చేర్చుతుందన్నారు. ఇది రాష్ట్రాన్ని ప్రజాస్వామ్య, ఉదారవాద, న్యాయమైన ప్రపంచ క్రమం కోసం పాటుపడే ప్రగతిశీల శక్తుల శాశ్వత వేదికగా మారుస్తుందన్నారు. రాబోయే 25 ఏళ్లలో తెలంగాణను అగ్రస్థానానికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్కు అవసరమైన సహాయాన్ని అందించిన విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రపంచం భౌగోళిక రాజకీయ, ఆర్థిక, ప్రజాస్వామ్య సంక్షోభాలను ఎదుర్కొంటున్న సమయంలో ఇంతటి ముఖ్యమైన సదస్సును నిర్వహించడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఈ సదస్సు ప్రపంచ శాంతి, న్యాయం పట్ల భారతదేశ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, ప్రపంచ ఆలోచనాపరులు, సంస్కర్తలు, మార్పు తీసుకువచ్చే వారి ఆధునిక సమావేశ స్థలంగా తెలంగాణను నిలుపుతుందన్నారు. ఈ సదస్సు ద్వారా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి విజన్, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు తెలంగాణలో ఎలా పెట్టుబడులు పెట్టవచ్చు అనే విషయాలపై చర్చిస్తామని తెలిపారు. భారత్ సమ్మిట్ ఒక వార్షిక కార్యక్రమంగా మారుతుందని, భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి మద్దతునిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## వాణిజ్య యుద్ధంలో విజేతలెవరూ ఉండరు

(మొదటి పేజీ తరువాయి)

దేశాల పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా రాసిన ఎడిటోరియల్లో కీలక వ్యాఖ్యలు ప్రస్తావించారు. ''వాణిజ్య యుద్ధం, సుంకాల యుద్ధంలో విజేతలు ఉండరు'' అని పేర్కొన్నారు.చైనా వస్తువులపై అమెరికా సుంకాలు 145 శాతం కాగా..చైనా కూడా అంతే దూకుడు ప్రదర్శించింది. అమెరికా వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ఈ ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో పొరుగుదేశాలతో జట్టు కట్టేందుకు చైనా సిద్ధమవుతోంది. ఈక్రమంలోనే జిన్‌పింగ్ వియత్నాం వెళ్లారు. తర్వాత మలేసియా, కంబోడియా దేశాల్లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 14 నుంచి 18 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. ఈనేపథ్యంలో జిన్‌పింగ్ రాసిన ఒక ఎడిటోరియల్ వియత్నాం, చైనా మీడియాలో ప్రచురితమైంది. ''మన రెండు దేశాలు స్థిరమైన ప్రపంచ పారిశ్రామిక వ్యవస్థను, సరఫరా గొలుసులను, అంతర్జాతీయంగా సహకార వాతావరణాన్ని కాపాడుకోవాలి. వాణిజ్య యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరు'' అని పేర్కొన్నారు.ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై చైనా ప్రతీకార చర్యలు ప్రారంభించింది. రక్షణ, విద్యుత్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో ఉపయోగించే అరుదైన ఖనిజాల్లో 90 శాతం చైనా నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. ఈక్రమంలో ఏప్రిల్ రెండు నుంచి చైనా వాటిని నియంత్రణ జాబితాలో చేర్చింది. అమెరికాకు ఒక అరుదైన లోహాలు ఉత్పత్తి చేసే గని కూడా ఉంది. అయినా ఆ దేశ వినియోగంలో ఎక్కువ భాగం చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఈ ఖనిజాలపైనే కాకుండా అయస్కాంతాల ఎగుమతిని చైనా నిలిపివేసింది. కార్ల నుంచి క్షిపణుల వరకు దాదాపు అన్నింటి తయారీలో అయస్కాంతం అవసరం ఉంది. ఇప్పుడు వాటి షిప్‌మెంట్స్ పలు చైనా ఓడరేవుల్లో నిలిచిపోయాయని న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది. ఈ క్రమంలో చైనా ప్రభుత్వం సరికొత్త నియంత్రణ వ్యవస్థను రూపొందిస్తోంది.

## ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న పిల్లలను గుర్తించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమర్జెన్సీ విధించిన ఘనత కాంగ్రెస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

నిలబడింది అంటే అది అంబేద్కర్ గొప్పతనమేనని పేర్కొన్నారు. అంబేద్కర్ నెట్‌వర్క్ పేరుతో ఆయనకు సంబంధించిన ఐదు ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేలా చేసిన ఘనత ప్రధాని మోదీదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతారు. కానీ, ఒక్క పేజీ కూడా ఆయన చదివిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో పేదలకు ఉచితంగా పంపిణీ చేసే ప్రతీ కేజీ సన్న బియ్యం వెనుక కేంద్రం ఇచ్చే రూ.37 ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ నేతలు తామే ఇచ్చినట్టు చెప్పుకొంటున్నారు. 2047 నాటికి అవినీతి రహిత అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దడమే ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణకు శరగోపం

- పక్కన కృష్ణమ్మ ఉన్నా ఫలితం లేకపాయే
- కేటీఆర్ కామెంట్




హైదరాబాద్, మనం ప్రతినిధి: మనకు పక్కనే కృష్ణా నది ఉన్నప్పటికీ తెలంగాణకు ఫలితం లేకుండా పోయిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని, తాగునీరు లేక గొంతులు తడారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పక్కన పెట్టిందని ఆరోపించారు. ఇది కాలం పెట్టిన శాపం కాదని, తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన శరగోపం అని మండిపడ్డారు. జాగో తెలంగాణ జాగో అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే కరవు అని, కరవు అంటే కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్‌ఎస్‌పై కోపంతో కాళేశ్వరం పునరుద్ధరణ పనులను నిర్లక్ష్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు.

## గ్రూప్-1 పరీక్ష నిర్వహణ ఓ పెద్ద కుంభకోణం

### కోఠి కళాశాలలో పరీక్ష.. ఒక సెంటర్‌లో 74 మంది ఎంపిక
### 25 సెంటర్లలో 10 వేల మంది రాస్తే.. 69 మంది మాత్రమే ఎంపికయ్యిండ్రు?
### గ్రూప్-1 అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలే
### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, మనం ప్రతినిధి: గ్రూప్-1 పరీక్ష నిర్వహణ ఓ పెద్ద కుంభకోణం.. గ్రూప్-1 పరీక్షకు సంబంధించి కోఠి కళాశాలలోని 18, 19వ సెంటర్లలో 1,490 మంది పరీక్షకు హాజరుకాగా, 74 మంది ఎంపికయ్యారని... అదేవిధంగా 25 సెంటర్లలో 10 వేల మంది పరీక్ష రాస్తే కేవలం 69 మంది మాత్రమే ఎంపికయ్యారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. 654 మందికి ఒకే విధమైన మార్కులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో సోమవారం నాడు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... పరీక్ష నిర్వహణలో పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ప్రిలిమ్స్, మెయిన్‌కు వేర్వేరు హాల్ టిక్కెట్లు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. ఒక కాంగ్రెస్ నాయకుడి కోడలికి ఎస్టీ విభాగంలో మొదటి ర్యాంకు వచ్చిందని, ఆమె కోఠి కళాశాలలోనే పరీక్ష రాశారని గుర్తు చేశారు. ఉర్దూలో పరీక్ష రాసిన 9 మందిలో ఏడుగురు ఎంపికయ్యారని, టాప్ 100లో ఉర్దూ మీడియం అభ్యర్థులు ముగ్గురు ఉన్నారని వెల్లడించారు. అయితే, 8 వేల మంది తెలుగులో పరీక్ష రాస్తే కేవలం 60 మంది మాత్రమే ఎంపికయ్యారని, టాప్ 100లో నలుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు. గ్రూప్-1 అంశంపై బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పేపర్ లీకైతే పరీక్షను రద్దు చేశామని, కాంగ్రెస్ నాయకులు ఎందుకు రద్దు చేయడం లేదని నిలదీశారు.

# రాజ్యాంగం ప్రకారమే మనం ముందుకు వెళ్లాలి

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు.

మరో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ , నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు ,ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు . అనంతరం ఎమ్మెల్సీలు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



- **చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్**

**చేవెళ్ల, ఏప్రిల్ 14 (మనం న్యూస్ ):** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల లోని అంబేద్కర్ విగ్రహాన్నినికి బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, దామర్ల పల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానయ్య, సుశాంత్, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీ.ఎం



**మంచిర్యాల రూరల్ ఏప్రిల్ 14(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఐ.టీ మరియు లెజిస్లేటెడ్ వ్యవహార శాఖమాత్యులతో కలిసి బేగంపేట ఎయిర్ పోర్ట్ నుండి మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో నస్పూర్ లోని భవన సముదాయల కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో లాండ్ అవ్వడం జరిగింది. అంతకుముందే అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో పాటుగా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ కుమార్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం సి.పి అంబర్ కిషోర్, మంచిర్యాల డిసిపి. ఎగ్గడి.భాస్కర్ తో కలసి ముందుగా శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు డిప్యూటీ సీ.ఎంను శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డిప్యూటీ సీ.ఎం భట్టి విక్రమార్క కు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. రామగుండం సిపి సైతం పూల బొకే అందించి డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఐ. బి చౌరస్తాలో ఏర్పాటుచేసిన డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ 12 గంటలో 20 నిమిషాల ప్రాంతంలో విగ్రహావిష్కరణ పూలమాలవేసి నివాళులు అర్పించారు . అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదురుగా నిర్మిస్తున్న మాతా శిశు ఆసుపత్రి నిర్మాణ ప్రాంతాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక శాసనసభ్యుడితో కలిసి డిప్యూటీ సీఎం 12 గంటల 40 నిమిషాల సమయంలో పరిశీలించారు. ఒంటిగంట ప్రాంతంలో ర్యాలీగా బయలుదేరి బాయ్స్ హై స్కూల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి చేరుకొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలతో డిప్యూటీ సీఎం పంచుకున్నారు. దాదాపుగా 3 గంటల 30 నిమిషాల ప్రసంగాన్ని ముగించుకొని తిరిగి బయలుదేరారు.

# మా జీవితాలు ప్రజాసేవకే అంకితం

- **ఎమ్మెల్యే పద్మావతి**

**గరిడేపల్లి,ఏప్రిల్ 14,(మనం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని, మహనీయుల విగ్రహాలు ఎన్ని ఆవిష్కరించిన సరిపోదని కోదాడ శాసనసభ్యులు నలమాల ఉత్తమ్ పద్మావతి అన్నారు. మండలంలోని రాయినిగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలను సోమవారం ఆమె ఆవిష్కరించారు. దీంతోపాటు పొనుగోడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని అందరికీ సమానంగా ఉండే విధంగా చట్టాలను రూపొందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. అందరికీ ఆదర్శవంతుడైన అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని కోరారు.అంబేద్కర్ ప్రజలందరికీ దేవుడుతో సమానం అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని ఆమె యువతకు సూచించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంబేద్కర్ బాటలోని ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో 15 ఏండ్ల వయసులో భారత సైన్యంలో చేరారని ఆ తర్వాత అదే మార్గాన్ని కొనసాగిస్తూ రాజకీయాలకు వచ్చారని ఆమె గుర్తు చేశారు.అంబేద్కర్ ఆశయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల కడుపు నింపే ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది అని తెలిపారు.నేడు పేదలందరూ కడుపునిండా తింటున్నారు అనే విషయాన్ని ఆమె గుర్తు చేశారు.ఉగాది పండుగ రోజు అయినప్పటికీ ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున వచ్చిన రెండు నియోజకవర్గాల ప్రజలందరికీ ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు మమ్మల్ని ఆదరించడం ద్వారా రెండుసార్లు మంత్రి పదవులు పొంది సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని వారి రుణం తీసుకునేందుకే నిరంతరం నియోజకవర్గం ప్రజలందరికీ కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారందరూ కట్టుకోవాలని అందరికీ నిధులు వస్తాయని ఆమె తెలిపారు.ఇప్పటివరకు లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ వరకు కట్టుకున్న ఇండ్లకు లక్ష రూపాయలు వరకు నిధులను విడుదల చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ముందుకు వస్తున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాల కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేసి చూపిస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మంత్రులందరూ సమర్థవంతమైన పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగా ఉత్తంకుమార్ రెడ్డికి రాష్ట్రంలోని ప్రధాన శాఖల ఉండే అవకాశం ఈ నియోజకవర్గ ప్రజలు ఇచ్చారని తెలిపారు.హుజూర్నగర్ నియోజక వర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, కోదాడ నియోజకవర్గం నవోదయ పాఠశాల మంజూరు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.రెండు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల పట్ల రాజీ పడేది లేదని ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక నాయకులు దృష్టికి తీసుకువచ్చి తమ వద్దకు వస్తే ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. నియోజకవర్గ ప్రజల కు ఎల్లవేళలా సేవ చేసే లక్ష్యంతో తాము ఉన్నట్లు తమ జీవితాలు ప్రజాసేవకే అంకితమని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సామల శివారెడ్డి,అల్లం ప్రభాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి, గుండు రామాజీ గౌడ్, కటకం రమేష్, కడప దేవాదానం, గుర్రం జయమ్మ, కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం మండల అధ్యక్షురాలుచామకూరి రజిత, బచ్చలకూరి కృష్ణ,షేక్ చాంద్ మియా, బల్లూరి సందీప్, పరమేష్, మద్దిమడుగు సైదులు,కటకం గోపయ్య, మీసాల యోహాన్, నేలపట్ల వెంకటేశ్వర్లు, అమరారపు కరుణాకర్, కడప పెంటయ్య, అమరారపు బాబు, ఇరుగు ప్రశాంతి, నందిపాటి నరేష్, చిటికెల కిరణ్, లంకపల్లి రమేష్, ఒగ్గు మహేష్, కదురు, మహేష్, సునీత, లక్ష్మీ, , దనలక్ష్మి తో పాటు అంబేద్కర్ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారులో ఆడుకుంటుండగా డోర్లు లాక్

- **ఇద్దరు చిన్నారులు మృతి**

**చేవెళ్ల, ఏప్రిల్ 14(మనం న్యూస్):** ఇంటి ముందు పార్క్ చేసిన కారులో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు ఊపిరాడక మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని పామేన గ్రామానికి చెందిన కావలి వెంకటేష్ - జ్యోతి దంపతుల కుమార్తె తన్మయి శ్రీ(5), షాబాద్ మండలం సీతారాం పూర్ గ్రామానికి చెందిన మహేందర్ - ఉమారాణి దంపతుల కుమార్తె అభినయ శ్రీ (4) తన మామయ్య తెలుగు రాంబాబు పెళ్లి(ఈ నెల 30న) నిమిత్తం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామానికి వచ్చారు. అయితే ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లు సోమవారం ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న కారులో ఆడుకుంటుండగా కారు డోర్ ఆటోమెటిక్గా లాక్ పడింది. చిన్నారులు కారులో ఇరుక్కుపోయిన విషయాన్ని ఎవరూ గమనించలేదు. దీంతో కారులో నుంచి బయటకు వచ్చేందుకు చాలాసేపటి దాకా ప్రయత్నించారు. కానీ ఫలితం



లేకపోయింది. ఈ క్రమంలోనే ఊపిరాడక ఇద్దరు చిన్నారులు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. కాగా, పిల్లలు కనిపించడం లేదని తల్లిదండ్రులు వెతగ్గా, కారులో విగతజీవులుగా మారిన చిన్నారులు కనిపించారు. కారులో నిర్జీవంగా పడివున్న చిన్నారులను చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# రక్తదాన శిబిరం అభినందనీయం ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 14 (మనం న్యూస్):** రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్( ప్రెస్ క్లబ్) ,కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో



రక్తం కొరత ఉండి చాలామంది రోగులు ఇబ్బందులు పడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సరైన సమయంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి తరుణంలో కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 52 మందితో రక్తాన్ని సేకరించడం అభినందనీయమన్నారు .యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అన్ని దానాలలోకెల్లా రక్తదానం ముఖ్యమైనదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు . రక్తదానం చేసిన యువకులను ఆయన ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎం ఏ సిరాజ్ ఖాన్, కేసాని లింగారెడ్డి ,పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన రెడ్డి ,వైస్ మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్ , రాములు, లాలూ నాయక్, నాయకులు మాడుగుల యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, మంటిపల్లి యాదయ్య, ఎంఏ కైసర్ ఖాన్, వాస్కుల బక్కలాయ, పిల్లి రామస్వామి, కొణిదల వెంకటయ్య, భూతరాజు ఆంజనేయులు, బూతురాజ్ సైదులు , కుంభం గిరి, దండు రవి, గ్యార యాదగిరి, గణేష్ ,శివా నాయక్, బక్కలయ, గోపి రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరించిన దేవరకొండ ప్రభుత్వ వైద్యశాల వైద్యులు సిబ్బంది డాక్టర్ ఆంజనేయులు చారి రఫీ రాము కవిత కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- **బీజేపీ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది**
- **పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు వంశీకృష్ణ**
- **శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి**

**జైపూర్, ఏప్రిల్ 14 (మనం న్యూస్):** జైపూర్ మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ తో కలిసి చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బడుగు బలహీన వర్గాల



అభివృద్ధి కోసం స్త్రీలకు సమానమైన హక్కుల కల్పన కోసం బ్యాంకు వ్యవస్థ కోసం అంటరానితనం మొదలైన అంశాల మీద తన జీవితం మొత్తం పోరాటం చేశారని అన్నారు. బాబా సాహెబ్ బీహార్ అంబేద్కర్ స్ఫూర్తితో కాక వెంకటస్వామి ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి సంస్థను బలోపేతం చేయడానికి సింగరేణి కార్మికులకు పెన్షన్స్ సౌకర్యాన్ని తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. స్థానిక నాయకులు తక్కువ టైం లోనే అందరూ కలిసి పనిచేసే విగ్రహావిష్కరణకు తనను పిలవడం జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నాతో పాటు మా కుమారుడితో కలిసి విగ్రహావిష్కరణ చేయడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి గత పది సంవత్సరాల కాలం నుండి భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని దానిని ప్రతి ఒక్కరం అడ్డుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులను అందరిని అభినందించారు. అందరూ కలిసి మండలాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల మండల జిల్లా నాయకులు అంబేద్కర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రతి పౌరుని స్వేచ్ఛ హక్కు

- **రాజ్యాంగం తోనే హక్కుల సాధన**
- **బాధ్యతలు పదవులు చేపడుతున్నాం**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్**

**సూర్యాపేట ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద శాసనసభ్యులు జగదీష్ రెడ్డి మందుల సామేల్ సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే అందరికి విద్యాతో పాటు సమాన హక్కులు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి ఆని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజు అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారని




వెల్లడించారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఎస్సీ అభిఋవృద్ధి అధికారి లత డిటిడిఓ శంకర్ డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డి ఆర్ డి ఏ పి డి వివిఅప్పారావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ టీఎన్జీవో సెక్రెటరీ దున్న శ్యామ్ వివిధ సంఘాల నాయకులు చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, అంజాద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్

- **చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**మల్యాల, ఏప్రిల్ 14, ( మనం న్యూస్):** రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగడి బజార్ నుంచి బ్లాక్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే అంబేద్కర్ ఆశయమని అన్నారు. ఆయన బాటలో నడుస్తూ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సి.ఐ. నీలం రవి, ఎస్సై నరేష్, దారం ఆది రెడ్డి, దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షుడు శనగరపు తిరుపతి, మండల యూత్ ఉపాధ్యక్షుడు నాగులపేట సంజీవ్, హరినాథ్, కొండాబత్తి అనిల్ కుమార్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వమంతా జాతర



ఆకాశమంతా ఎత్తులో నువ్వు ఉండబట్టే
మేం ఇక్కడ బతికి బట్టకట్టగల్గుతున్నాం
భూగోళంపై నువ్వు నిలవబట్టే
భూమిపై మేం ప్రాణాలతో ఉండగల్గుతున్నాం
చూపుడువేలుతో చరిత్ర మార్చి
బతుకులకు చరిత్ర కల్పించిన్నావు

అంబేడ్కరా...
అందరూ ఆకలై మూడుపూటల
తిని నిద్రపోతున్న వేళ
నువ్వు మాకోసం అర్ధ ఆకలితోనే
పుస్తకాలతో కడుపు నింపుకున్నావు

దేశం మొత్తం నీపై నిందలు వేస్తుంటే
జాతిజనుల కోసం
రాజ్యాంగమై బదులు చెప్పావు

అంబేడ్కరా...
తూర్పున సూర్యుడు,
కాళ్ళకింద భూమి
ఉంటాయో ఉండవో తెలియదుగాని
నువ్వు మాత్రం మా గుండెల్లోనే ఉంటావు
విశ్వమంతా నీ చుట్టే తిరుగుతుంది .

- తంగిరాల.సోని
9676609234

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
manamlekhalu@gmail.com
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.
- ఎడిటర్

# అమ్మాయిల్లో ఆనందానికి అవకాశం తగ్గుతోంది?



ఆనందానికి మించిన ఆరోగ్యం లేదు, సంతోషానికి మించిన సంపద లేదు.అంతే కాదు సేవకు మించిన స్వర్గం లేదు. ఎన్ని విజయాలు సాధించిన అంతిమ లక్ష్యం సంతోషమే కావాలి,అదేనిజమైన విజయం అవుతుంది.అమ్మాయిలకు ఎందులో సంతోషం ఉంటుందంటే? బాల్యం ఆహ్లాదకరంగా, ఆనందంగా సాగాల్సిన దశలో అనేక కట్టుబాట్లు నిబంధనలతో సంతోషానికి స్వేచ్ఛకు స్థానం లేకుండా పోతుంది. పెండ్లి అయిందంటే అంతా హ్యాపీనే అనుకుంటారు.కానీ సామాజిక అసమానతలు,లింగ వివక్ష అమ్మాయిల సంతోషానికి గండి కొడుతున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. బాధ్యతలు సమానంగా పంచుకున్నప్పుడే ఆడవాళ్లకు అసలైన ఆనందం. ఆర్ట్ బెస్ట్ థెరపీలు గ్రూప్ యాక్టివిటీలో పాల్గొనడం వంటివి ఆడవాళ్ళలో సంతోషాన్ని పెంచుతాయంటున్నారు. ఒక హాస్య సన్నివేశాన్ని ఒక అబ్బాయి, ఒక అమ్మాయి చూస్తున్నా వేళ.. అబ్బాయి అది చూస్తూ పడి పడి నవ్వుకున్నాడు, పక్కనే ఉన్న అమ్మాయి ముఖంలో ఓ చిన్న చిరునవ్వు తప్ప పెద్దగా ఆస్వాదించలేదు. ఆ దృశ్యం అమ్మాయిని ఎందుకు అంతగా నవ్వించలేకపోయింది అనే సందేహం శాస్త్రవేత్తలకు వచ్చింది. దీంతో ఆడ,మగవారిలో ఎవరు ఎక్కువ ఆనందంగా ఉంటారని అధ్యయనం చేశారు. మహిళల్లో హ్యాపీనెస్ గ్రాఫ్ తగ్గుతోందని తేల్చారు..

'అందుకు కారణాలు ఏంటి? ఏం చేయాలో! పరిశీలిద్దాం..

'గత నలభై ఏళ్లుగా మహిళల జీవితాల్లో ఎన్నో మార్పులు, కోరిన చదువులు, నచ్చిన కొలువులు, ఆర్థిక భద్రత, స్వేచ్ఛ ఉన్నా ఆనందం మాత్రం తగ్గిందంటున్నారు. వాటన్నింటితో పాటే ఆందోళన, ఒత్తిడి,డిప్రెషన్,కోపం, ఒంటరితనం,నిద్రలేమి వంటి వన్నీ అంతే పాలలో పెరగడమే ఇందుకు కారణం. ముఖ్యంగా కెరియర్‌తో పాటు ఇంటిని పిల్లల్ని చూసుకోవాల్సి రావడంతో ఒక లాంటి స్తబ్దత నెలకొంది. దానితో వయస్సు పెరిగే కొద్దీ ఆనంద స్థాయిలు మరింత పలుచబడుతున్నాయి. అదే సమయంలో స్వచ్ఛంద సంస్థల్లో చేరడం సాయం చేయడం ద్వారా ఇతరులను ఆనందంగా ఉంచే ప్రయత్నంలో మహిళలే ముందుంటూ ఇందులోనే తమ ఆనందాన్ని వెతుక్కుంటున్నారని చెబుతున్నాయి పరిశోధనలు. ఆ అంశాన్నే ఐక్యరాజ్యసమితి ఈ ఏడాది 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవం-'కోసం కేరింగ్ అండ్ షేరింగ్'థీమ్‌గా ఎంచుకొంది.'ఎందుకు తగ్గింది'అంటే? మగవాళ్ళతో పోలిస్తే మహిళలే సంతోషంగా జీవితాన్ని ప్రారంభించాలి అనుకుంటారు. కౌమార దశలోకి ప్రవేశించగానే ఎన్నో కలలు, ఊహలు కానీ జీవితం అలా ఉండదు కదా! పనిలో,వేతనంలో,లింగ వివక్ష, కట్టుబాట్లతో అవమానాల్ని ఎదుర్కొంటున్నారు. దాంతో అసంతృప్తికి లోనవుతున్నారు.

అంతేకాదు! నిరంతర శ్రమ ఒకప్పుడు పిల్లల పెంపకం ఇల్లు దిద్దుకోవడం మహిళల లక్ష్యంగా ఉండేది.కానీ ఇప్పుడు వీటితోపాటు వృత్తి ఉద్యోగాలు అవసరంగా మారాయి, వాటిలో విజయం కోసం శక్తిని మించి శ్రమించి అలసిపోతున్నారు. అదీ పురుషులకే వరంగా మారింది. స్త్రీల సంపాదనతో కుటుంబాల భారాన్ని తగ్గించుకునే వాళ్ళు హ్యాపీగా ఉంటున్నారు.

మహిళలల్లో స్వీయ విమర్శ నిజానికి మంచిదే కానీ తమ బలహీనతల్ని సరిదిద్దుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి, అసంతృప్తికి,అసహనానికి గురై ఆనందానికి దూరం అవుతున్నారు. ఇలాంటి దశలో 'సంతోషానికి కొన్ని సూత్రాలు'.. ఉదయాన్నే బాల్కనీలోకి వచ్చిన బుల్లి పిట్టల్ని చూస్తూ నచ్చిన కాఫీ రుచిని ఆస్వాదించండి. అది రోజంతా ఆనందంగా ఉండేలా చేస్తుంది. అమ్మో ఎంతపనో అంటూ వంట ఇంటి పనుల్ని ముందే ఊహించుకొని భారంగా ఫీల్ కావద్దు. అన్ని మనమే చేయాలనుకోవద్దు పని విభజన చేయండి,అప్పటికి కుదరకపోతే నచ్చిన పాటల్ని పాడుతూనో, వింటూనో ప్రశాంతంగా పూర్తి చేయండి. ఇదీ నాకు మంచి వ్యాయామం అనుకుంటే ఒత్తిడి తగ్గి హుషారుగా అనిపిస్తుంది. మీలోని భావోద్వేగాలని అణచి పెట్టొద్దు. కుటుంబీకులు,స్నేహితులతో పంచుకోండి భారం తగ్గి సంతోషంగా అనిపిస్తుంది. ప్రతి రోజు వృత్తి ఉద్యోగాల్లో విజయం కోసం మీరంతా కష్టపడగలరు. ఉదయము సాయంత్రం అరగంట వ్యయం చేయండి. సెరటోనిన్, డోపమైన్, ఎండార్ఫిన్లూ విడుదలై ఆనందాన్ని పెంచుతాయి. వీలైనంత ఎక్కువగా ప్రకృతిలో గడపండి కదిలే మేఘం,ఊగే చెట్ల కొమ్మలు, ఎండుటాకుల సవ్వడులు, సెలయేటి గలగలలు ఇవన్నీ మనసుకు స్వాంతన కలిగించి ఆనందాన్నిస్తుంది. నచ్చిన సినిమా మళ్లీ చూడండి, ఇష్టమైన పుస్తకం మళ్ళీ చదవండి. ఇలా మీతో మీరు ఆనందంగా ఉండే ప్రయత్నం చేయండి. ఏరులన్నీ కలిసి నదులై పారినట్లే చిన్న చిన్న సంతోషాలే చిరకాల ఆనందమార్గాలవుతాయి. అంతే కాదండి ఈ మధ్యలో జరుగుతున్న'ఆడపిల్లలపై అత్యాచారాలు ఎక్కువైపోతున్న వేళ'.. ఇంకొన్ని జాగ్రత్తలు అవసరం. ఆడపిల్లలు తెలిసిన ప్రదేశమైనా ఏళ్లుగా తిరిగిన చోటైన చీకటి వేళ మగ మృగాలు తచ్చాడుతుంటాయి. అప్రమత్తంగా ఉండండి, చీకటి దారులైతే ఎంతో షాట్ కట్ అయినా వెళ్లొద్దు. వెళ్లాల్సివస్తే దూరమైన జన సమ్మర్దంగా ఉండే ప్రాంతాలు అయితే సురక్షితం. అలాంటి స్నేహితులతో నేను నడుచుకుంటూ వెళుతున్నాను. నేను వెళ్లే వరకు గమనించు, అంటూ లైవ్ లొకేషన్ షేర్ చేయండి. కాల్ చేసి ఇంటికి చేరాను అని చెప్తేనే సురక్షితమైన గ్రహించమనండి. అత్యవసరంగా పోలీస్ విభాగానికి కాల్ వెళ్లేలా ఫోన్ సెట్టింగ్‌లో పెట్టుకోండి. నైట్ డ్యూటీ చేసేఆడవాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. పగలైతే పర్లేదు కానీ రాత్రుల్లో రిస్క్ తీసుకోవద్దు. క్యాబ్లో ప్రయాణిస్తున్న వేళ సోషల్ మీడియానో, కాలక్షేపం కోసం సినిమానో చూసుకుంటూ ప్రయాణించకండి. చుట్టూ పరిసరాలను గమనించుకోండి. వేరే మార్గంలో తీసుకెళ్తే వెంటనే ప్రశ్నించండి. భయపడకుండా మీ వాళ్లకు ఫోన్ చేసి ఏ దారిలో తీసుకెళ్తున్నారో చెప్తూ ఉండండి.

ఇవన్నీ స్వీయ రక్షణ చర్యలే.. ఎంత ధైర్యవంతులైన కొత్త ప్రదేశానికి వెళ్తున్న వేళ కాస్త కంగారు మామూలే, దాన్ని ఆపద తలపెట్టాలను కొనేవాళ్ళు మిమ్మల్ని గమనిస్తూ ఉంటారని మరిచిపోకండి. నమ్మకం కల్పించడానికి అక్క, చెల్లి అని మాట కలుపుతారు.అలా అన్న వాళ్లంతా చెడ్డవాళ్ళు అనుకోవద్దు, మన జాగ్రత్తలో మనం ఉండాల్సిందే.ఆడవాళ్లపై జరిగిన సంఘటనలన్నీ వేరే చోట్ల, మన దగ్గర అలాంటి వాటికి ఆస్కారం లేదన్న ధీమా మంచిది కాదు. ముప్పెప్పుడైనా ఎక్కడైనా పొంచి ఉండవచ్చు, కాబట్టి అలసత్వం వదిలి జాగ్రత్తలు పాటించాలి. అమ్మాయిలు బయటకు వెళ్లి, ఇంటికి చేరే దాకా వారి తల్లిదండ్రుల్లో కలిగే మనోవేదన వెలకట్టలేనిది. అమ్మాయిలూ.. జాగ్రత్తలు పాటిస్తూనే, నైరాశ్యంలోకి వెళ్ళకుండా చరిత్రలో, ప్రస్తుతం మహిళల హక్కులకై



విరోచితంగా పోరాడుతున్న వారి నుండి స్ఫూర్తిని పొందండి. ధీరోదత్తతో పడిలేచిన కెరటంలా మహిళా శక్తిని చూపించు సమాన హక్కుల పోరాట ప్రయాణానికి సహకరించే బాధ్యత ముమ్మాటికీ సమాజానిదే. ప్రభుత్వాలు ఆలసత్వం వహిస్తే సృష్టికే ప్రమాదం సుమా!.

- మేకిరి దామోదర్
9573666650

# నిశ్శబ్దంగా ఉబ్బుతున్న దేహం



భారతదేశం యొక్క ఆరోగ్య సంరక్షణ గణనీయమైన మార్పులకు లోనవుతోంది, ఇది అంటువ్యాధి కాని వ్యాధుల ప్రాబల్యం మరియు మానసిక ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహన ద్వారా గుర్తించబడింది. నేటి ఆధునిక జీవనశైలి, వేగవంతమైన నగరీకరణ వల్ల భారత ప్రజలు అనారోగ్య సమస్యల పట్ల ఎక్కువగా బాధపడుతున్నారు. ముఖ్యంగా ఊబకాయం, మానసిక అనారోగ్యం, మరియు క్యాన్సర్ లాంటి సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఐపిఎస్ఓఎస్ రిపోర్ట్ 2024 క్యాన్సర్, ఊబకాయం మరియు మానసిక ఆరోగ్య రుగ్మతవంటి క్లిష్టమైన సమస్యల బారిన పడుతున్నారని తెలియచేస్తున్నాయి. ఇవి అన్ని వయస్సుల వారికీ గ్రామీణ-పట్టణ ప్రజలకు, పేద-ధనిక అన్న తేడా లేకుండా ప్రభావితం చేస్తున్నాయి. 31 దేశాలను కవర్ చేస్తూ, ఐపిఎస్ఓఎస్ హెల్త్ సర్వీస్ రిపోర్ట్ 2024, భారతీయ పౌరులను ఇబ్బంది పెడుతున్న ప్రస్తుత ఆరోగ్య సమస్యలపై సమగ్రమైన రిపోర్ట్ ను అందించింది. జాబితాలో ముందు వరుసలో క్యాన్సర్ (47%), ఊబకాయం (28%) మరియు మానసిక ఆరోగ్య రుగ్మత(26%) ఉన్నాయి. పెరుగుతున్న ఇతర సమస్యలలో మాదకద్రవ్య దుర్వినియోగం (16%) మరియు ఒత్తిడి (14%) ఉన్నాయి. ఊబకాయం మరియు మానసిక ఆరోగ్య రుగ్మతలు వంటి ఆరోగ్య పరిస్థితులు ఒక దాని పై ఒకటి అనుసంధానించబడి ఉంటాయి గత సంవత్సరం తో పోలిస్తే ఊబకాయం (+10%) మరియు మానసిక ఆరోగ్య రుగ్మత(+7%) ల సమస్యలను తగ్గించడానికి తక్షణ అవసరం ఏర్పడుతోంది. ఊబకాయం ఒక శారీరక సమస్య మాత్రమే కాదు, ఇది మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. ఊబకాయంతో బాధపడే వ్యక్తులు చాలా సందర్భాలలో తక్కువ ఆత్మవిశ్వాసం, డిప్రెషన్, ఒత్తిడి, మరియు మానసిక ఒడిదొడుకులకు గురవుతుంటారు. అదే సమయంలో, మానసిక అనారోగ్యం ఉన్నవారు శారీరక చొరవను తగ్గించడమూ, అస్వస్థమైన భోజన అలవాట్లు అవలంబించడమూ వల్ల ఊబకాయం రావడం జరుగుతుంది. ఈ రెండు సమస్యలు చక్రాకారంగా ఒకదాన్నొకటి బలపరుస్తూ, వ్యాధుల బారిన పడే ప్రమాదాన్ని పెంచుతాయి. తల్లి ఆరోగ్యమే శిశువు ఆరోగ్యానికి ఆధారం. గర్భధారణ సమయంలో తల్లి సరైన పోషకాహారం తీసుకోవడం, మెరుగైన వైద్య సేవలు పొందడం వల్ల శిశువు యొక్క శారీరక మరియు మానసిక ఎదుగుదల బలపడుతుంది. కానీ భారతదేశంలో ఇప్పటికీ అనారోగ్యంతో బాధపడుతున్న గర్భిణులు, రక్తహీనత, మరియు అనుత్తమ వైద్య సౌకర్యాలు వంటి సమస్యలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. తల్లి ఆరోగ్యం బలపడితేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడు. పోషకాహార లోపం ఉన్న తల్లులు మాత్రమే కాదు, మానసిక ఒత్తిడిలో ఉన్న గర్భిణుల శిశువులు కూడా భవిష్యత్తులో అనారోగ్య సమస్యలతో బాధపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే గర్భిణులకు ప్రతిరోజు మానసిక ధృఢత్వం, పౌష్టికాహార సలహాలు, కుటుంబంలో మద్దతునిచ్చే వాతావరణం అత్యవసరం. మొత్తం మీద, మాతా శిశు సంరక్షణను మెరుగుపరచడం అంటే దేశ భవిష్యత్తును బలపరచడం. ఆరోగ్యకరమైన తల్లులు, ఆరోగ్యవంతమైన శిశువులను అందిస్తారు. ప్రస్తుతం భారత దేశం లో ఆరోగ్యసేవల విషయం లో వెనుకబడడానికి కారణం అధిక వైద్య ఖర్చులు, చికిత్సకు వేచి ఉండే సమయం, డాక్టర్ ల సేవలు అందుబాటులోలేకపోవడం, వృద్ధుల సంరక్షణ అవసరాలు పెరుగుతుండటం, వైద్య సిబ్బంది కొరత, వ్యవస్థలో అధిక నిబంధనలు, జాప్యం ఇలా ఎన్నో కారణాలతో ప్రజా ఆరోగ్యం కుంటుపడుతోంది. ఊబకాయం, మానసిక ఆరోగ్య రుగ్మతలాంటి సమస్యలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వ ప్రైవేట్ రంగాలు, కుటుంబాలు కలిసి పనిచేస్తే, ఆరోగ్యంగా ఉన్న భారతదేశాన్ని నిర్మించటం సాధ్యమే. ఇప్పుడు చర్య తీసుకోవాల్సిన సమయం. మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ, వ్యక్తిగత, కుటుంబ మరియు సమాజ స్థాయిలో మద్దతు, సరైన పోషకాహార మార్గదర్శకాలు, నియమిత వ్యాయామం, అవసరమైనప్పుడు ప్రొఫెషనల్ కౌన్సిలింగ్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఊబకాయాన్ని తగ్గించాలంటే, మానసిక స్థిరత్వం చాలా ముఖ్యం. మానసిక ఆరోగ్య రుగ్మతమెరుగైతేనే శారీరక ఆరోగ్య మార్గంలో కూడా విజయవంతం కావచ్చు.



- డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి
9703935321

## 'జై ఆంధ్ర జననీ' గీతం

వందనమో తెలుగు తల్లి! వందనమోయమ్మా!
సుందర నందనమిది నీ మందిరమోయమ్మా!
జై ఆంధ్ర జననీ! జయహో! తెలుగు తల్లీ!
ఐదు కోట్ల ఆంధ్రుల కడుపార కన్నతల్లీ!
జై ఆంధ్ర జననీ! జయహో! తెలుగు తల్లీ!

శాతవాహనుల చల్లని పాలనలో ప్రభవించి
ఇక్ష్వాకుల ఏలుబడిలో వైదిక విద్యలు నేర్చి
చాళుక్యుల శతాబ్దాల సారథ్యంలోన సాగి
తిరుగులేని రాజ్యంగా దీపించెను ఆంధ్రావని :జై:

గోదావరి కృష్ణ పెన్న నాగావళి వంశధార
తరంగాల ఉరవడిలో బంగరు పంటలు పండగ
విశాల సాగర తరగల వింజామరలై వీయగా
ప్రకృతిసంపదకు గని పచ్చనిమాగాణుల మణిహారం :జై:

నన్నయ తిక్కన ఎర్రన ఆంధ్రభారతము నిచ్చిరి
కృష్ణదేవరాయ లష్టదిగ్గజ కవులను పెంచెను
అన్నమయ్య క్షేత్రయ్య పదకవితలు వెలయించిరి
వేమన కవి సార్వభౌమ శ్రీనాథుడు అసమానులు :జై:

తెల్లవారినెదిరించిన వీరుడు మన అల్లూరి
గుండుకు గుండెల నొడ్డిన ఆంధ్ర కేసరెవరమ్మా!
ధన మాన ప్రాణాలనె బలిపెట్టిన నీ బిడ్డలె
భారత స్వాతంత్ర్య సమరయోధులు కద ఓయమ్మా! :జై:

స్వాతంత్ర్యం జన్మహక్కు అని చాటిరి నీ బిడ్డలు
వందేమాతరమంటూ ఉద్యమించి సాగినారు
మాకొద్దీ తెల్లదొరతనం నినదించెను గరిమెళ్ళ
భారత జాతీయ జెండ రూపశిల్పి మన పింగళి :జై:

స్త్రీ లోకమునుద్ధరించె సంస్కర్తగ కందుకూరి
ప్రజల భాషకే పట్టము కట్టెను పండిత గిడుగు
నవ్య సాహితికి నాందీ పలికెను మన గురజాడ
అభ్యుదయ పథాన కవిత నడిపె మహాకవి శ్రీశ్రీ :జై:

నందమూరి అక్కినేని సావిత్రి చిరంజీవి
మహానటులు ఇంకెందరొ కళాకాంతులెగజిమ్మిరి
రాఘవేంద్ర బాహుబలి ఆరారార్ రాజమౌళి
ఖండాంతర ఖ్యాతి తెచ్చె చలనచిత్ర రంగానికి :జై:

ద్వారం సాలూరు ఘంటసాల సుశీల బాలూ
కీరవాణి సంగీత స్వర సుధలను కురిపించిరి
హరికథా పితామహుడు ఆదిభట్ల నీ తనయుడు
జెగజ్జెట్టి కోడి రామ్మూర్తి నీదు ముద్దుబిడ్డ :జై:

ఆంధ్రరాష్ట్రమున కసువులు బాసె పొట్టి శ్రీరాములు
తెలుగువారి ఆత్మగౌరవం పెంచెను నందమూరి
అమరావతి రాజధానిగా నిల్పెను చంద్రబాబు
అజేయులుగ నీ బిడ్డల దీవింపుము ఓయమ్మా! :జై:

తిరుపతి శ్రీకాళహస్తి శ్రీశైలం బెజవాడ
పుణ్యక్షేత్రాల కెల్ల పుట్టినిల్లు ఈ నేల
చెక్కభజన కోలాటం తప్పెటగుళ్ళు సాములు
జానపదుల వినోదాలు ఆనందం వెల్లివిరియ :జై:

వందనమో తెలుగు తల్లి! వందనమోయమ్మా!
సుందర నందనమిది నీ మందిరమోయమ్మా!
జై ఆంధ్ర జననీ! జయహో! తెలుగు తల్లీ!

- సీరపాణి
87902 32565

# అంబేద్కరిజం ఒక సజీవ శక్తి



అంబేద్కరిజం నేడు భారత్‌లో ఒక సజీవశక్తి. బాబా సాహెబ్ అని కూడా పిలువబడే భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ (ఏప్రిల్ 1891 - డిసెంబర్ 6, 1956) ఒక భారతీయ న్యాయవేత్త, రాజకీయవేత్త, తత్వవేత్త, మానవ శాస్త్రవేత్త, చరిత్రకారుడు ఆర్థికవేత్త కూడా. భారత దేశంలో బౌద్ధమతానికి పునరుజ్జీవనోద్యమకారుడిగా, ఆయన భారతదేశంలో ఆధునిక బౌద్ధ ఉద్యమానికి ప్రేరణనిచ్చాడు, దీనిని దళిత బౌద్ధ ఉద్యమం అని కూడా పిలుస్తారు. స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయమంత్రిగా, ఆయన భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి. అనేక సామాజిక, ఆర్థిక అడ్డంకులను అధిగమించి, అంబేద్కర్ భారతదేశంలో కళాశాల విద్యను పొందిన మొదటి దళితులలో ఒకరు అయ్యారు. బాంబే హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నప్పుడు, అంటరానివారికి విద్యను అందించడానికి వారిని ఉద్ధరించడానికి ప్రయత్నించాడు. దీనిని సాధించడానికి ఆయన మొదటి వ్యవస్థీకృత ప్రయత్నం బహిష్కృత హితకారిణి సభ, ఇది విద్య మరియు సామాజిక-ఆర్థిక మెరుగుదలను ప్రోత్సహించడానికి, అలాగే ఆ సమయంలో అణగారిన వర్గాలుగా పిలువబడే బహిష్కృతుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, కాంగ్రెస్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం అంబేద్కర్‌ను దేశ మొదటి న్యాయ మంత్రిగా పనిచేయడానికి ఆహ్వానించింది, దానిని ఆయన అంగీకరించారు. ఆయన జీవితాంతం బౌద్ధమతాన్ని అధ్యయనం చేశారు మరియు 1950ల ప్రాంతంలో, ఆయన పూర్తిగా బౌద్ధమతం వైపు దృష్టి సారించారు. బౌద్ధమతంలోకి అధికారికంగా మారాలని ప్రణాళిక వేశారు.

అంబేద్కర్ తన దేశస్థుల లక్షలాది మంది మానవ హక్కులను కోల్పోవడానికి దారితీసిన క్రమానుగత అసమానత, అన్యాయం ఆధారంగా ఒక సమాజాన్ని వారసత్వంగా పొందారు. అన్నింటికంటే ముఖ్యంగా అందరికీ సామాజిక న్యాయం ఆధారంగా హిందూ సమాజాన్ని సంస్కరించడం, పునర్నిర్మించడం అవసరమని ఆయన భావించారు. సామాజిక ఉద్రిక్తతను పెంచే మరియు పెంచే కుల వ్యవస్థను రద్దుచేసి, న్యాయం, సమానత్వం సోదరభావంపై ఆధారపడిన కులరహిత సమాజాన్ని స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశంలోని అణగారిన వర్గాల ప్రధాన ప్రతినిధులలో బి.ఆర్. అంబేద్కర్ ఒకరు. బాబాసాహెబ్ అంబేద్కర్ 'సామాజిక న్యాయం' యొక్క నిర్దిష్ట నిర్వచనం లేదా సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదనేది వాస్తవం. అయితే, ప్లేటో మరియు రాల్స్ ప్రతిపాదించిన సామాజిక న్యాయం సిద్ధాంతంలో పొందుపరచబడిన సూత్రాల వెలుగులో,అంబేద్కర్ ఆలోచనలలో పొందుపరచబడిన సామాజిక న్యాయం యొక్క ప్రాథమిక సాంస్కృతిక మరియు నిర్మాణాత్మక సూత్రాలను ఊహించవచ్చు. ఆర్థిక సమస్యలు రాజకీయ స్వభావం కలిగి ఉన్నప్పటికీ, అవి ప్రాథమికంగా సామాజికమైనవి. ప్రైవేట్ వ్యవస్థాపకతకు ఆటంకం కలగకుండా ఉత్పాదకతను ప్రోత్సహించగలిగేలా ప్రభుత్వం తన ఆర్థిక కార్యకలాపాలను ప్లాన్ చేసుకోవాలని అంబేద్కర్ ఎత్తి చూపారు.

అంబేద్కర్ వ్యవసాయ సంస్కరణలు, చిన్న కమతాలు భారత కరెన్సీకి సంబంధించిన వ్యవసాయ ఉత్పాదకత సమస్యలు, ప్రాంతీయ ఆర్థిక ప్రణాళిక సమస్య వంటి ఆర్థిక అంశాలను అధ్యయనం చేశారు. సాధారణ ఆర్థిక శాస్త్రం, సోషలిజం ఆర్థిక శాస్త్రం, వ్యవసాయ ఆర్థిక శాస్త్రానికి ఆయన అపారమైన కృషి చేశారు. భారతదేశంలో ప్రాంతీయ ఆర్థిక శాస్త్రం యొక్క నిజమైన చిత్రాన్ని ఆయన ప్రదర్శించారు. ఆయన ఆర్థిక ఆలోచనలు ఇప్పటికీ సందర్భోచితంగా ఉన్నాయి. అంబేద్కర్ నిబద్ధత అంతర్గత స్థిరత్వం, బంగారు కరెన్సీతో బంగారు ప్రమాణంపై ఆధారపడిన స్వయంచాలక వ్యవస్థ మాత్రమే ఈ కావాల్సిన లక్ష్యాన్ని సాధించగలదని ఆయన నమ్మారు. ప్రభుత్వాలు ప్రజల నుండి సేకరించిన వనరులను నియమాలు, చట్టాలు మరియు నిబంధనల ప్రకారం మాత్రమే కాకుండా, 'విశ్వసనీయత, జ్ఞానం మరియు ఆర్థిక వ్యవస్థ'ని చూడటానికి కూడా ఖర్చు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. అక్టోబర్ 10, 1927న బొంబాయి శాసన మండలిలో జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ,అంబేద్కర్ వ్యవసాయ ప్రశ్నకు పరిష్కారం 'పొలాల పరిమాణాన్ని పెంచడంలో కాదు, మనలాంటి పొలాలలో ఎక్కువ మూలధనం మరియు ఎక్కువ శ్రమను ఉపయోగించే సాంద్ర వ్యవసాయం సాగులో ఉంది' అని వాదించారు. కీలక పరిశ్రమలు రాష్ట్ర



యాజమాన్యంలో ఉండాలని, మిగులు శ్రమను వ్యవసాయం నుండి ఇతర ఉత్పాదక వృత్తులకు తరలించడానికి పారిశ్రామికీకరణ అవసరాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు.

పశ్చిమ దేశాల ఉదారవాద, సమాజవాద సంప్రదాయాలను మధ్యవర్తిత్వం చేయడంలో అంబేద్కర్ రాజకీయ తత్వశాస్త్రం గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉంది. బౌద్ధమతం వంటి ప్రజాస్వామ్య, మానవతా హేతువాద మతాన్ని నైతికత అనుబంధ జీవనానికి మూలంగా ఆయన ప్రతిపాదిస్తాడు. దళిత సమాజంలోని వ్యక్తిగత సభ్యుల బాధల గురించి ఆయన మాట్లాడేటప్పుడు, సమానత్వం, స్వేచ్ఛ సోదరభావం ఆధారంగా ఒక ఆదర్శ నైతిక సమాజాన్ని ప్రదర్శిస్తున్నాడు. కాబట్టి అనేక విషయాలలో ఆయన నెహ్రూ వంటి ఉదారవాద ఆలోచనాపరుల నుండి భిన్నంగా ఉంటారు.

భారత సమాజంలో అత్యంత అణగారిన వర్గాలకు అంబేద్కర్ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారు. నిర్దిష్ట సామాజిక, ఆర్థిక రాజకీయ హక్కులతో పౌరులుగా దళితుల సమస్యలను చూసిన మొదటి వ్యక్తి ఆయన. ఆయన కృషి ఫలితంగానే అణగారిన వర్గాలలో పూర్తిగా కొత్త రకమైన చైతన్యం ఉద్భవించింది. దళితుల సమస్యలు తప్పనిసరిగా రాజకీయపరమైనవని అంబేద్కర్ నిరూపించారు. రాజకీయాల్లో మతం యొక్క వ్యూహాత్మక సాధనాన్ని దాని దుష్ఫలితాలను అంబేద్కర్ రెండు సందర్భాలలో చూశారు. దేశంలోని సగం కంటే ఎక్కువ జనాభా ఉన్న దళితులు మహిళలు అటువంటి సామాజిక వ్యవస్థ యొక్క క్రూరమైన బాధితులైన రెండు వర్గాలు. అటువంటి పితృస్వామ్య, కుల ఆధారిత మతపరంగా నియమించబడిన సామాజిక మరియు రాజకీయ వాతావరణంలో లౌకికవాదం మరియు నిజమైన ప్రజాస్వామ్య క్రమాన్ని స్థాపించడం ఆధునిక రాజ్యానికి నిజంగా కష్టం. దళిత హక్కుల రక్షణ కోసం ఆయన మూక్ నాయక్, బహిష్కృత్ భారత్ మరియు సమానత్వ జనతా వంటి అనేక పత్రికలను ప్రారంభించారు. హిందూ దేవాలయాలలోకి ప్రవేశించే హక్కు కోసం కూడా ఆయన పోరాటాన్ని ప్రారంభించారు. పట్టణాల్లోని ప్రధాన నీటి ట్యాంకుల నుండి నీటిని తీసుకోవడానికి ఉపయోగించుకోవడానికి అంటరాని సమాజం యొక్క హక్కు కోసం పోరాడటానికి ఆయన మహద్లో సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు.

1950లో మహాబోధి సొసైటీ జర్నల్లో ప్రచురించబడిన బుద్ధుడు మరియు అతని మతం యొక్క భవిష్యత్తు అనే వ్యాసంలో, అంబేద్కర్ మతం బౌద్ధమతంపై తన అభిప్రాయాలను సంగ్రహించారు. మే 1956లో, 'నేను బౌద్ధమతాన్ని ఎందుకు ఇష్టపడుతున్నాను ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచానికి అది ఎలా ఉపయోగపడుతుంది' అనే శీర్షికతో అంబేద్కర్ చేసిన ప్రసంగం లండన్‌లోని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నుండి ప్రసారం చేయబడింది. తన ప్రసంగంలో అంబేద్కర్ ఇలా అన్నాడు. బౌద్ధమతం ప్రజ్ఞ, కరుణ,సమతలను బోధిస్తుంది. మంచి జీవితం కోసం మనిషి కోరుకునేది ఇదే. అంబేద్కర్ స్వయంగా చెప్పినట్లుగా పురుషులు మర్త్యులు. అలాగే ఆలోచనలు. ఒక మొక్కకు నీరు పెట్టడం ఎంత అవసరమో ఆలోచనకు ప్రచారం అవసరం. లేకపోతే రెండూ వాడిపోయి నశించిపోతాయి. మతం వ్యక్తిగతమైనదని మరియు దానిని తనలోనే ఉంచుకోవాలని అంటారు. ప్రజా జీవితంలో దాని పాత్రను పోషించనివ్వ కూడదు. బుద్ధ ధర్మం తీసుకువచ్చిన కొత్త సమాజం గురించి అంబేద్కర్ దార్శనికతతో ఆయన అనుచరులు కదిలిపోయారు.

అంబేద్కర్ ఒక సామాజిక-రాజకీయ సంస్కర్త, ఆధునిక భారతదేశంపై లోతైన ప్రభావాన్ని చూపారు. స్వాతంత్ర్యానంతర భారత్‌లో ఆయన సామాజిక-రాజకీయ ఆలోచన రాజకీయ వర్ణపటంలో గౌరవాన్ని పొందింది. ఢిల్లీలోని 26 అలీపూర్ రోడ్లోని ఆయన ఇంట్లో అంబేద్కర్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేశారు.అంబేద్కర్ మరణానంతరం 1990లో భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న లభించింది. ఆయన చొరవలు జీవితంలోని వివిధ రంగాలను ప్రభావితం చేశాయి. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయం; ముజఫర్‌పూర్‌లోని బి.ఆర్.అంబేద్కర్ బీహార్ విశ్వవిద్యాలయం; మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లోని అంబేద్కర్ మరాఠ్వాడ విశ్వవిద్యాలయం, నాగపూర్‌లో అంబేద్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి అనేక ప్రభుత్వ సంస్థలకు ఆయనపేరు పెట్టారు. భారత పార్లమెంట్ భవనంలో అంబేద్కర్ యొక్క పెద్ద అధికారిక చిత్రం ప్రదర్శించబడింది. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన అనేక రాజ్యాంగాలకు నమూనా. ఆయన ఆలోచనలు సమకాలీన సమాజానికి అన్ని రంగాల అభివృద్ధికి అనుకూలంగా ఉంటాయి.

- డా. పి.ఎస్. చారి
8309082823

# అగ్ని ప్రమాదాల నివారణతో సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం



నస్పూర్ , ఏప్రిల్ 14(మనంన్యూస్): అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించి సురక్షిత భారతాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సంబంధిత కరపత్రాలు, గోడప్రతులను అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని 4 అగ్నిమాపక కేంద్రాల అధికారులు, అగ్నిమాపకులు, వివిధ రకములైన ఆవరణలు అనగా ఆసుపత్రులు, సినిమా థియేటర్స్, రైల్వే స్టేషన్, ఫంక్షన్ హాల్స్, పాఠశాలలు, కళాశాలలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రకాల వ్యాపార, వాణిజ్య భవనములు, గోదాములు మొదలగు ఆవరణలు సందర్శించి అగ్ని ప్రమాదముల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట, అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరముల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టి వారికి అగ్ని ప్రమాదముల నివారణపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, చెన్నూర్ ప్రాంతాలలోని అగ్నిమాపక కేంద్రాల అధికారులు వారి కేంద్రాల పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణ పై విస్తృత స్థాయి ప్రచారం చేపట్టాలని, అత్యవసర సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. మంచిర్యాల అగ్నిమాపక కేంద్రం పరిధిలో 8712699195, 8712699194, బెల్లంపల్లి అగ్నిమాపక కేంద్రము 8712699199, 8712699198, జన్నారం అగ్నిమాపక కేంద్రము 8712699197, 8712699196, చెన్నూర్ అగ్నిమాపక కేంద్రం 8712699201, 8712699200 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి



- అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

కొత్తపల్లి, ఏప్రిల్ 14(మనం న్యూస్): అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కొనియాడారు.భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కొత్తపల్లి లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలోజయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రోళ్ల మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు జమీలుద్దీన్ , మాజీ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు గోనె రవి, చంద్రపల్కాల అజయ్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య గడ్డం శ్రీనివాస్ ఎర్రం కనకా రెడ్డి చిలుక హనుమంత రెడ్డి జేరిపోతుల వాసు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఆరుగురికి తీవ్ర గాయాలు



శంకరపట్నం (ఏప్రిల్ 14) మనం న్యూస్: శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ శివారులో అదుపుతప్పి ప్యాసింజర్ ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజాపూర్ గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన వ్యవసాయ కూలీలు ఓ ప్యాసింజర్ ఆటోలో వీణవంక మండలం కాపులపల్లి గ్రామంలో కూలీ పనులకు వెళ్లారు. కూలీ పనులు ముగించుకొని తిరిగి ఆటోలో రాజాపూర్ వస్తుండగా ఆముదాలపల్లి వంతెన వద్దకు చేరుకోగానే ఆటో అదుపుతప్పి వందన కిందకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో ఆటో నడుపుతున్న కనకం అంజయ్యతో పాటు కుక్కమూడి వీరయ్య, ఎల్లమ్మ, మధురమ, శంకరమ్మ, సారమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనాల్లో క్షతగాత్రులను చికిత్స కోసం జమ్మికుంట, హుజురాబాద్ ఆస్పత్రికి తరలించారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్‌కు ఘనమైన నివాళి

- సింగరేణి భవన్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో సీఎండీ ఎన్.బలరాం

మంచిర్యాల, ఏప్రిల్ 14( మనం న్యూస్ ): భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు.. సింగరేణి భవన్ లో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వతంత్ర భారతదేశ



ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడని అన్నారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ప్రతినిధి బోడ భద్రు కూడా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకి డా.బిఆర్ అంబేద్కర్ ఆశా కిరణం

- ఎమ్మెల్యే గడ్డం వినోద్

మంచిర్యాల, ఏప్రిల్ 14(మనం న్యూస్): అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణమని, బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగునింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రశంసించారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బడుగు బలహీనవర్గాల, వికాసానికి పాడుపడిన మహానేత భారతరత్న అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లో శాంతిఖని , రడగంబాల బస్తి, కాంటా చౌరస్తాలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేడ్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవ హరిస్తున్నదని బీజేపీ కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు.

## పదవి విరమణ పొందిన హోంగార్డ్‌కి ఆత్మీయ వీడ్కోలుసన్మానం

మంచిర్యాల,14,ఏప్రిల్ (మనం న్యూస్): పోలీస్ శాఖలో గత 41 సంవత్సరాలుగా హోం గార్డ్ గా హెచ్జి నెం. 130, జి. రాజలింగు,, బెల్లంపల్లి సబ్ యూనిట్ లో విధులు నిర్వహించడం జరిగింది. ఈ హోంగార్డ్ ఈ సోమవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్బంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమీషనర్ కార్యాలయం లో పూలమాల వేసి, శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘువేంద్ర రావు, ఆర్ఐ హోం గారడ్స్ వామన మూర్తి పాల్గొన్నారు.



## రామగుండం కమిషనరేట్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



- అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేడ్కర్ చేసిన కృషిని మరువలేనివి
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల, ఏప్రిల్ 14 (మనం న్యూస్): అన్ని వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువ లేనిదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తన దృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుంచి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి అంబేద్కర్ ను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేడ్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘు వేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి,సిసి హరీష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి, ఏప్రిల్ 14 మనం న్యూస్: రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజమల్లు సతీమణి కీర్తిశేషులు రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి వారికి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు గౌరవ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వారి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏల్లె రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, మాజీ ఉపసర్పంచ్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సినియర్ నాయకులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, అరెల్లి కొమరయ్య, వేగోలపు బాపుగౌడ్, వేగోలపు రాయమల్లు, పుప్పాల సంపత్,మెడగోని బుచ్చి రాములు, మహేందర్, శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సమన్యాయం



- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి, ఏప్రిల్ 14 ( మనం న్యూస్): అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే. అందరికీ సమాన న్యాయం జరుగుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆరపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన అందించిందన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లో చేస్తున్న అభివృద్ధి

- చూసి ఓర్వలేక చేస్తున్న విమర్శలు
- బండి సంజయ్, కిషన్ రెడ్డిలు మానుకోవాలి లేదంటే స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారు
- కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ




మెట్ పల్లి, ఏప్రిల్ 14 (మనం న్యూస్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు చేస్తున్న విమర్శలు మానుకోకపోతే. వచ్చే స్థానిక ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకపోతున్న క్రమంలో రేవంత్ రెడ్డి అభివృద్ధి చూసి ఓర్వలేక కేంద్ర మంత్రులు ఇద్దరూ పోటీపడి. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆ ప్రతిష్ట పాలు చేయడానికి చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. మీరు ఇద్దరూ కేంద్రంలో మంత్రులు అయి ఉండి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నరు. మీరు కుల మతాలని అడ్డుపెట్టుకొని పబ్బం పబ్బంగడుకుంటున్నారని ఎద్దేవా చేశాడు. మీరు ఇద్దరూ మోడీ అమిత్షాల మెప్పు పొంది తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కొరకు పాకులాడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి పాలనలో మీరు కూడా భాగస్వాములే అని అన్నాడు. ఆనాడు కెసిఆర్ బినామీలుగా ఉండి ఆయన చేసిన అవినీతి పాలనలో పాలుపంచుకొని. ఇప్పుడు అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని కష్టపడి రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారన్నారు.ఇకనైనా మీరు మారకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఆయనతోపాటు ఈ సమావేశం లో జిల్లా సేవాదళ్ ప్రధానకార్యదర్శి దొడ్డి పట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్

రామకృష్ణాపూర్,ఏప్రిల్ 14 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణం అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పాల్గొని పంచశీల పతకాన్ని ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని,భారత రాజ్యాంగాన్ని రచించి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని, మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బైరిమల్ల మొగిలయ్య,ఎట్టెం లచ్చన్న, ఆగయ్య,చందర్,పోశం,రామిళ్ళ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రాజు,అబ్దుల్ అజీజ్,గాండ్ల సమ్మయ్య,మాజీ కౌన్సిలర్లు,దళిత సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

- అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రభుత్వ పాలన
- కరీంనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రం
- మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్,ఏప్రిల్14(మనంబ్యూరో): భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కొవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాలు అందడం కోసం అనేక చట్టాలను రూపొందిస్తున్నామని తెలిపారు. సామాజిక సాధికారత దిశగా ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా యువతకు వివిధ పోటీ పరీక్షల్లో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. సివిల్ సర్వీసెస్ లో మెయిన్స్ కి అర్హత సాధించిన వారికి లక్ష రూపాయల ఉపకార వేతనం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 30 సంవత్సరాల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి, కబ్జాల నియంత్రణకు ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం మరో మంచి విషయమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ ల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ యువత చిన్న, మధ్యతరహ పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ రచించిన అనేక పుస్తకాలను చదువుకునేందుకు, ఆయన ఆలోచనలను, బోధనలను స్మరించుకునేందుకు కరీంనగర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాలన్న ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.

ఆయన చూపిన బాటలో పయనించాలని సూచించారు. అంబేద్కర్ కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని భావితరాలు ముందుకు వెళ్లాలని సూచించారు. కుల మత వర్ణ లింగ భేదాలను చదువు ద్వారానే రూపుమాపవచ్చన్న అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో భారతదేశం పేరును నిలిచిపోయేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. భారత భవిష్యత్తును ముందుగా ఆలోచించి ఆయన రాసిన పుస్తకాలు భవిష్యత్తు తరాలకు ఎన్నో మార్గాలు చూపాయని తెలిపారు. అంబేద్కర్ లక్ష్యం ముందుకు తీసుకెళ్లేందుకు, ఎస్సీ ఎస్టీలు బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ, బీసీలు లబ్ధి పొందుతారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ 70 సంవత్సరాల తర్వాత కూడా దేశ పౌరులంతా ఐక్యంగా ఉన్నారంటే అందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనలే కారణమని అన్నారు. భారతదేశానికి సరిపోయే విధంగా మంచి ఆలోచనలను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. ఆయన ఆలోచనలు భవిష్యత్ తరాలు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, పలువురు ప్రజా సంఘాల నేతలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ అమర వీరుడు సద్ది రాంరెడ్డి



దుబ్బాక, ఏప్రిల్ 14, మనం న్యూస్: తెలంగాణ అమర వీరులు సద్ది రామ్ రెడ్డి 14వ వర్ధంతి స్థానిక పెద్దగుండవెల్లి గ్రామంలో భజరంగ్ దళ్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రయువజన నాయకులు చేపూరి శేఖర్ గౌడ్, గుండెల రాజు మాట్లాడుతూ, ఏబీవీపీ విద్యార్థి ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొనని, విద్యార్థి సమస్యల పట్ల ఆయన చేసిన పోరాటం ఉద్యమం చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థి ఉద్యమాల ద్వారానే తెలంగాణ సాధ్యమవుతుందని తెలంగాణ అవసరమని ఏబీవీపీ విద్యార్థి ఉద్యమాలలో తెలంగాణ కోసం విద్యార్థులను జాగృతం చేసి ఉద్యమబాట నడిపించిన గొప్ప వ్యక్తి సద్ది రామన్న అని, ఆయన ఆశయ సాధనలో ముందుకు నడవాలని, జాతీయ పునర్నిర్మాణం, దేశభక్తితో యువత ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భరతమాత ముద్దుబిడ్డ ఘన నివాళి యువత గొప్ప ఆదర్శాలతో గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఆయన నేర్పిన సిద్ధాంతాన్ని కట్టుబడి ముందుకు సాగుతామని నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తామని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితుడు సంజీవరెడ్డి, బాయికాడి లక్ష్మణ్ ,విజయ్ నవీన్, వేణు,గణేష్, అశోక్, ఆనంద్, నరేష్ నాగరాజు,కిషన్ ,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్



- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, ఏప్రిల్ 14, మనం న్యూస్: అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం, అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త, విభిన్న సంస్కృతుల భారత దేశం రాజ్యాంగాన్ని రూపొందించేందుకు విశేష కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం తొగుట మండలం వెంకట్రావుపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రగతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ దళిత బాంధవుడిగా నిలిచారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగానే దళితబంధు కార్యక్రమంకు శ్రీకారం చుట్టి దేశానికి స్ఫూర్తి గా నిలిపిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందన్నారు. సచివాలయంకు అంబేద్కర్ నామకరణం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బికారి పెంటోజీ, పులిగారి గణేష్, ఈదుగాళ్ల పర్శరాములు, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, సిరిసిల్లా రాజేశం, పాత్కుల బాలేష్, పులిగారి లక్ష్మణ్, పిట్ల వెంకటేష్, లింగం, చాకలి బాలయ్య, అజాం, వడ్డె నందు, అర్జున్, మల్లేశం, భాస్కర్, జహంగీర్, కనకయ్య, నాగరాజు, లక్ష్మణ్, నరేష్, రాంబాబు, శ్రీనివాస్, నరేష్, ఆంజనేయులు, వడ్డె మల్లేశం, కల్లెపు సుధాకర్, స్వామి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి డిజిటల్ సభ్యత్వ కార్డుల పంపిణీ



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 14 (మనం న్యూస్): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అడ్‌హక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ డిజిటల్ సభ్యత్వ కార్డుల పంపిణీ జరిగింది. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 2024-26 సంవత్సరానికి గాను కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్, అడ్ హక్ కమిటీ సభ్యులు కళ్యాడపు ఆగయ్య, నగర మాజీ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, బీసీ సెల్ మాజీ అధ్యక్షులు తాటికొండ శేఖర్, మాజీ ప్రధాన కార్యదర్శి హయగ్రీవచారి, తిమ్మాపూర్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుంబార్పర్ కృష్ణ, నాయకులు ఆకుల కాంతయ్య, వేముల రాజేశం, కర్నేపల్లి అబ్రహం, కీర్తి కనుకయ్య పాల్గొన్నారు.

## చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన మహాత్ములు అంబేద్కర్

- నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



కరీంనగర్, ఏప్రిల్ 14 (మనం బ్యూరో): సమాజంలోని అంతరాలను పారదోలుతూ ప్రజలందరి సమానత్వాన్ని కాంక్షిస్తూ విశిష్ట రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చరిత్రలో చిరస్మర ణీయంగా నిలిచిన మహాత్ములని కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ కొనసాగుతూ దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బల్దియా ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి కమిషనర్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ లో విలీనమైన బొమ్మకల్, కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఎన్నో డిగ్రీలు, పిహెచ్‌డి పట్టాలను పొంది అరుదైన గౌరవాన్ని సంపాదించిన గొప్ప విద్యావేత్త అంబేద్కర్ అన్నారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాల్లో పరిశోధనలు చేసి, భారత స్వాతంత్ర్యం, బడుగు బలహీన వర్గాల సామాజిక రాజకీయ హక్కులు, భారత దేశ రాజ్యాంగ వ్యవ స్థాపన కోసం కృషి చేసిన మహనీయులని కొనియాడారు. అంటరానితనం పొగొట్టేందుకు ఎన్నో రకాలుగా పోరాటం చేసి బలహీన వర్గాలను బలోపేతం చేసిన నాయకులుగా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు. మహనీయుడి సేవలను బావి తరాలకు తెలిపేలా ప్రతి నిత్యం స్మరించుకుంటు సేవలను గుర్తు చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వేణు మాధవ్, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుంచు నరేష్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తొగుట మండల అభివృద్ధి




- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి
- తొగుట మండలంలో కొనసాగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

తొగుట, ఏప్రిల్ 14, మనం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తొగుట మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా సోమవారం తొగుట మండలంలోని ఘనపూర్, గుడికందుల లింగంపేట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపుమేరకు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర మండల కన్వీనర్ అనంతుల శ్రీనివాస్ తో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేశారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయా గ్రామాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి దివంగత చెరుకు ముత్యం రెడ్డి హయాంలో తొగుట మండలం ఎంతో అభివృద్ధి చెందిందని, రోడ్లు, గోదాంలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సబ్ స్టేషన్ వంటి అభివృద్ధి పనులు జరిగాయని, నేడు మళ్ళీ ముత్యం రెడ్డి తనయుడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలకు సీసీ రోడ్లు, కమునిటీ హాల్ లు, పాఠశాలలకు ప్రహరీ, గోడలు, డ్రైనేజీలు, మంచి నీటి ట్యాంకుల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఈ విషయాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ హాయంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో దుబ్బాక అభివృద్ధి జరుగుతుందని స్వయంగా ఒప్పుకున్నారని గుర్తుచేశారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి 50 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయిస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో కొనసాగా కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట గ్రామ మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, శీనాకర్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, భరత్ తేజ, సీనియర్ నాయకులు కుంభాల శ్రీనివాస్, గంటా రవీందర్, తోయేటి ఎల్లం, బుర్ర నర్సింలు, అనిల్, పంది రాజు, లింగాల కృష్ణ, బర్రెంకల స్వామి, ఉప్పలయ్య, కుంభాల రవి, మేదరి స్వామి, పుల్లగూర రాజిరెడ్డి, శ్రీకాంత్, రాములు, అన్వర్, మల్లేశం గౌడ్, నర్సింలు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



కరీంనగర్ టౌన్,ఏప్రిల్14 (మనంన్యూస్): అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక నగరంలోనిటిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల కార్యదర్శి సంగేం లక్ష్మణరావు టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ కార్యదర్శి డా.అరవింద్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మిందర్ సింగ్ టీఎన్జీవోల సంఘం పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి నాయకులు సరిత కామ సతీష్ సుధాకర్ రెడ్డి రోహిత్ కుమార్ మహ్మద్ అజ్గర్ లక్ష్మారెడ్డి విజయ్ కుమార్ రాజేశ్వరరావు రాంమోహన్ నకీర్తి కరుణాకర్ నారాయణ లవ కుమార్ కమలాకర్ శంషుద్దీన్ వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి



దౌల్తాబాద్, ఏప్రిల్ 14, మనం న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను రచించిన రాజ్యాంగ ద్వారా అట్టడుగు వర్గాలకు హక్కులు కల్పించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల మండల అధ్యక్షులు, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ఈదన్న గారి సింహాచలం, పడాల రాములు, దేవుడి లావణ్య నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, మాదిగ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దేవి గారి స్వామి, మాజీ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, పోతురాజు కిషన్ తోపాటు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు ఎంఆర్పిఎస్ యకులు తదితరులు పాల్గొన్నారు.

## తగెల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



బోధన్ ఏప్రిల్ 14(మనం న్యూస్): సాలూర మండలం లోని తగేల్లి గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ కేంద్రాన్నిప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యం లో ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులు దళారు లకు ధాన్యాన్ని విక్రయించ కుండ ప్రభుత్వ కోనుగోలు కేంద్రాల లో విక్రయించాలని సూచించారు ఈ కార్యక్రమం లో ,నరేందర్ రెడ్డి, అల్లె జనార్ధన్, దేవ్ రావు, మానిక్ రావు, అంబాదాస్, విట్టల్, గుండారి లక్ష్మీబాయి, స్వప్న, సాయిలు, బాలరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ సభను విజయవంతం చేయాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- ఉప కాలువలు నిర్మించిన తర్వాతే నీళ్లు బయటకు తీసుకెళ్లాలి
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



తొగుట, ఏప్రిల్ 14, మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం చెంది 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహించే వజ్రోత్సవ సభను విజయవంతం చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. వజ్రోత్సవ సభ సందర్భంగా తొగుట మండల పార్టీ నాయకులతో తుక్కాపూర్ లోని లక్ష్మి నర్సింహా స్వామి ఫంక్షన్ హాల్లో సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల బిక్షతోనే తాను ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని, వారి ఋణం తీర్చుకోలేనిదని, ఎన్నికల సమయంలో తాను ఆపదలో ఉన్నా మీరంతా ఒక్కటై నాకు ఘన విజయం అందించారని, మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దుబ్బాక అంటేనే ఉద్యమాల గడ్డ అని, బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. కెసిఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులతో పాటు ప్రధాన కాలువలు కూడా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఉప కాలువలు నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మా పంట పొలాలకు నీళ్లు ఇచ్చిన తర్వాతే మల్లన్న సాగర్ నీళ్లు బయటకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వారికి, కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండేవారికే ప్రాధాన్యత ఇస్తామన్నారు. వజ్రోత్సవ సభకు చీమల దండులా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు కే హరికృష్ణా రెడ్డి, కుర్మ యాదగిరి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడీల అనిత లక్ష్మారెడ్డి, బక్క కనకయ్య, మాజీ రైతుబందు అధ్యక్షులు బోధనం కనకయ్య, నాయకులు వేల్పుల స్వామి, మాదాసు అరుణ్ కుమార్, నందారం నరేందర్ గౌడ్, బాలరాజు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ,స్వాతంత్ర్యం అందించిన మహనీయులు డా. బి.ఆర్. అంబేద్కర్

- అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, ఏప్రిల్ 14(మనం బ్యూరో): స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని వారు తెలిపారు. అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా. బిఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు. ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డా. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వారని, సామాజిక, ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని, మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. డా. బిఆర్. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు.అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు తుమ్మల నివాళి



- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ (రాజ్యాంగ పరిరక్షణ) ర్యాలీ

ఖమ్మం, ఏప్రిల్ 14(మనం న్యూస్): భారత రాజ్యాంగ రూపకర్త, ఈ శతాబ్దపు మహామేధావి, కోట్లాది బ్రతుకులకు భరోసా చాంపియన్ ఆఫ్ ది సోషల్ జస్టిస్ భారతరత్న డా. బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించి మనందరికి రక్షణగా కవచంగా, అణగారిన కులాలకు సమాన హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచ దేశాలలో మన దేశం పోటీ పడుతుందంటే దానికి కారణం బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని సంస్కరణలలేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సాధు రమేష్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్ రావు గారు, మానకొండ రాధా కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, దీప్లా నాయక్ మాజీ సర్పంచ్ దేవ్ సింగ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఏ భూమి పూజ



దమ్మపేట, ఏప్రిల్ 14(మనం న్యూస్): దమ్మపేట మండలంలోని మొండివర్రె గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళి అర్పించిన అనంతరం 5,50,000/- సి ఆర్ ఆర్ ఎస్ ఈ పి నిధుల ద్వారా మంజూరైన రెండు సిసి రోడ్ల పనులకు భూమిపూజ చేశారు. అనంతరం నాచారం గ్రామ పంచాయతీలో. సి ఆర్ ఆర్ ఎస్ సి సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గణేష్ పాడు, ముద్దులగూడెం గ్రామపంచాయతీలలో సి ఆర్ ఆర్ ఎస్ సి సబ్ ప్లాన్ నిధుల ద్వారా 19.50.000 తో మంజూరైన సీసీ రహదారు పనులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. వడ్ల గూడెం, ముష్టిబండ, మందలపల్లి గ్రామపంచాయతీలలో దళిత వాడల అభివృద్ధి కోసం ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 53 లక్షల 50 వేల తో మంజూరైన 14 అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేశారు. మందలపల్లి పంచాయతీలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 93 లక్షల 50 వేల రూపాయల నిధులతో 14 సీసీ రహదారులు ఒక సైడ్ నిర్మాణ పనులు వారి చేతుల మీదుగా ప్రారంభించారు. పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు వారితోపాటు రావు గంగాధర్ రావు చిన్న శెట్టి యుగంధర్ పర్వతనేని ప్రసాద్. మండల కాంగ్రెస్ అధ్యక్షులు.మద్దిశెట్టి సత్య ప్రసాద్ తదితర అధికారులు.కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డా. బీఆర్.అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలోకి తేవాలి

- నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి
- ఘనంగా డా.బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



ఖమ్మం, ఏప్రిల్ 14(మనం బ్యూరో): డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడమే కాదు, వారి ఆలోచనలు, ఆచరణలు, ఆశయాలను మనం కొంత ఆచరణలోకి తేవడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో జరిగిన డా. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద, అతిగొప్ప రాజ్యాంగాన్ని డా. బీఆర్. అంబేద్కర్ అందించారన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం, అన్ని సాధించవచ్చని అంబెడ్కర్ చాటిచెప్పారన్నారు. డా. బీఆర్. అంబెడ్కర్ ఆలోచనలు, జీవిత విశేషాలపై రీసెర్చ్ జరుగుతుందని, ఇది ప్రతి ఒక్క భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు. యువత అంబెడ్కర్ జీవిత చరిత్రను క్షుణ్ణంగా, లోతుగా అధ్యయనం చేయాలని ఆయన అన్నారు. సమాజంలో అనేక మార్పులు, పరిణామాలన్నింటికి సమాధానం డా. బీఆర్. అంబెడ్కర్ ఆలోచన విధానమే ఇస్తుందని ఎమ్మెల్సీ అన్నారు. రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ల ద్వారా, విద్య, ఉద్యోగపరంగా కల్పించిన అవకాశాలు భారత దేశాన్ని ఉన్నతంగా నిలిపాయన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచానికి మార్గదర్శనం అయిందని ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ, తరతరాలు గుర్తుపెట్టుకోవాల్సిన మహోన్నత వ్యక్తిత్వం కల వ్యక్తి డా. బీఆర్. అంబెడ్కర్ అన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ కు రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి అని తెలిపారు. సమాజంలో అట్టడుగు వర్గాలను భాగస్వామ్యం చేసి, రాజ్యాంగ రచన చేశారన్నారు. వారి కృషి ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో కఠిన పరిస్థితులకు ఎదురొడ్డి మహోన్నతంగా ఎదిగిన వారు డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఆ రోజుల్లో ఉన్న అంటరానితనం, వివక్షలకు ఎదురీది, ఉన్నత చదువులు చదివారని, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశ రాజ్యాంగ రచన చేశారని ఆయన తెలిపారు. డా. బిఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయాలను, ఆలోచనలు మార్గదర్శకం చేసుకోవాలని అన్నారు. డా. బీఆర్. అంబేద్కర్ భవన్ ఆధునికీకరణ కు తన వంతు కృషి చేస్తానన్నారు. డా. బీఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబెడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్కు నిజమైన నివాళి

- ముఖ్య అతిధిగా హాజరైన కేసముద్రం ఎస్ఐ కరుణాకర్



ఇనుగుర్తి, ఏప్రిల్ 14(మనం న్యూస్): రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్కు నిజమైన నివాళి అని కేసముద్రం ఎస్ఐ కరుణాకర్ అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రం లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాలలో ఉన్న ఉద్యోగులు పూల మాల తో నివాళులు అర్పించారు.ముఖ్య అతిధిగా కేసముద్రం రెండో ఎస్సై మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి అంబేద్కర్ అని,దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న మాట్లాడుతూ భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేనివని అన్నారు. విద్య విలువను గుర్తించిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని విద్య ద్వారా సంపాదించే విజ్ఞానం మానవ జీవితానికి అత్యంత గౌరవనీయతను ప్రసాదిస్తుందని విశ్వసించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,ప్రధాన కార్యదర్శి మాంకాళి సలీం, కోశాధికారి గోపందాస్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఉమ్మడి ఇనుగుర్తి మాజీ సర్పంచ్ లు దార్ల రామ్మూర్తి, భానోత్ రామన్న, జాటోత్ హరిచంద్,మాజీ ఎంపిటీసి లు పింగిలి శ్రీనివాస్,మీటు నాయక్, బేతమళ్ల చంద్రయ్య, చిన్నాల కట్టయ్య,పప్పుల వెంకన్న,తమ్మడపెల్లి యాదగిరి,నాగెల్లి వెంకన్న, నాగెల్లి సుదీర్, పోలేపెల్లి వెంకటేశ్వర్లు,బూర రజినీకాంత్, గుజ్జునూరి రంజిత్, దేవులపల్లి సునీల్, గుజ్జునూరి వెంకన్న, పప్పుల యాకన్న, చెట్టబోయిన యాకన్న,మాంకాళి యాకన్న, వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థులు జునెరా అల్మాస్, సుమయ్యా ఫాతిమా, బి.త్రిషా, ఏ.శ్రిజా మరియు బి.సంధ్య,అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఏప్రిల్ 14(మనం న్యూస్): మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ జారె ఆదినారాయణ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాసిన రాజ్యాంగం మన దేశానికి ఒక దిశానిర్దేశం అయిందన్నారు ఆయన కలలు కన్న సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ న్యాయం సమానత్వం హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ మార్గదర్శనాన్ని అనుసరిస్తూ పని చేస్తోందని దేశ ప్రజల హక్కులను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు అశ్వరావుపేట నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ విద్య వైద్యం ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేస్తున్నామని ఇది కేవలం డాక్టర్ బాబా సాహెబ్ ఆశయాల వలనే సాధ్యమవుతుందన్నారు.

# నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలి



- మాజీ ఎంపీ నామ
- లక్ష్మీ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎంపీ

ఖమ్మం, ఏప్రిల్ 14(మనం న్యూస్): బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మానవతా దృక్పథానికి చిరునామా గా నిలిచే ఘటన ఇది. దశాబ్దకాలం క్రితం స్వర్గీయ చిత్తారు శ్రీహరి అమ్మాయి అఖిల భవిష్యత్తు కోసం మాజీ ఎంపీ నామ చేసిన సహాయం నేడు ఒక గొప్ప విజయానికీ మార్గం వేసింది. అప్పట్లో ఆ అమ్మాయిని డాక్టర్ చదివించాలన్న వారి నాన్న శ్రీహరి కోరిక, ఆయన కాలం చేసిన తర్వాత ఆయన కలను నెరవేర్చేందుకు ఆ అమ్మాయి చదువు ఖర్చులను నామ భరించారు. ఆమె బిడిఎస్ పూర్తిచేసే వరకు అండగా నిలిచారు. ఈ రోజు ఆమె ఒక డెంటల్ డాక్టర్గా, తన సొంతంగా తన భర్త డాక్టర్ రవి శంకర్ తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ ఆదిత్య థియేటర్ రోడ్ లో లక్ష్మీ డెంటల్ కేర్ దంత వైద్యశాల స్థాపించగా, ఆ హాస్పిటల్‌నునామ నాగేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలసి సోమవారం ప్రారంభించారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని నామ సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గౌరవ అతిథి గోసుల వీరాస్వామి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు దాదే అమృత, పల్లా రోజ్ లీనా, ఎస్.కె మక్బూల్ హాజరైనారు. డాక్టర్ అఖిల మాతృమూర్తి ఇందుమతి తన భర్త ఆశయాలకు అనుగుణంగా వారి అమ్మాయి చదువుకు సహకరించిన మాజీ ఎంపీ నామ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మోరంపూడి ప్రసాదరావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మాధవి, అప్పారావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నామ,సండ్ర,కందాళ నివాళులు

- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



ఖమ్మం, ఏప్రిల్ 14(మనం న్యూస్): అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం లో అలానే జడ్పీ సెంటర్లో, నాయుడు పేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావులతో కలిసి నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తి తో రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య, కోటి అనంత రాములు, మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సోమేశ్వర్



ఆళ్లపల్లి, ఏప్రిల్ 14 (మనం న్యూస్): ఆళ్లపల్లి మండల నూతన ఎస్ఐగా ఎం. సోమేశ్వర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పోలీస్ శాఖలో ఇటీవలే జరిగిన బదిలీలలో భాగంగా ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఎస్సై ఈ.రతీష్ కొత్తగూడెం ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కొమరారం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఎం.సోమేశ్వర్ బదిలీపై ఆళ్లపల్లి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడడం కోసం నిత్యం కృషి చేస్తానని, మండల వ్యాప్తంగా ఎవరికి ఏ సమస్య వచ్చినానేరుగా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విధి నిర్వహణలో తనకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, యువకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మధిర, ఏప్రిల్ 14(మనం న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ ఐపీఎస్ రిత్విక్ సాయి ఘనమైన నివాళులర్పించారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ శ్రీ రిత్విక్ సాయి ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వాక చంద్రశేఖర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం స్ఫూర్తితో అభివృద్ధి దిశగా పయనం

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు




నిజామాబాద్,ఏప్రిల్ 14(మనం ప్రతినిధి): భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో భారతదేశం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు పని చేస్తున్నాయని, అందరికీ సమాన హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పుర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు. మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మన జీవిత చరిత్ర సాగించేదే విద్య

- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్, ఏప్రిల్ 14(మనంప్రతినిధి): మన జీవిత చరిత్రను సాగించేది విద్య మాత్రమేనని, ఉన్నత చదువులు చదివి భారత దేశానికి సేవ చేసే భాగ్యం కలుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. సుద్దపల్లి ఆశ్రమ్ హై స్కూల్ ను జిల్లా పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులతో సహపంక్తి భోజనం చేయడం జరిగింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య,, డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుద్దపల్లి ఆశ్రమ్ హై స్కూల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్థానిక స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థులతో భేటీ అయి వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు, పిల్లలకు భోజనం వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అనంతరం కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్, మెడికల్ రూమ్, కిచెన్ సెక్షన్ లో గల వసతులను తనిఖీ నిర్వహించారు వాటిని విద్యార్థులు ఏ విధంగా వాడుకుంటున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిదాయకముగా తీసుకొని వారి అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తథానుగుణంగా విద్యార్థులు ఏకాగ్రతతో పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించవచ్చు అని హితువు పలికారు. విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ దిగువ నినాదం విద్యార్థులకు తెలపడం జరిగింది.నో స్మోకింగ్...నో డ్రింకింగ్...నో డ్రగ్స్.. నినాదం అనేది జీవితాంతం గుండెల్లో ఉండాలని ఆయన విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి సిఐ మల్లేష్ , డిచ్ పల్లి ఎస్త్రు ఎం.డి. షరీఫ్ ఆశ్రమ్ హై స్కూల్ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

కరీంనగర్ టౌన్,ఏప్రిల్14 (మనంన్యూస్): స్థానిక భగత్ నగర్ లో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులకు విషయాలను చాలా సమగ్రంగా, సృజనాత్మకంగా తెలియపరచినట్లయితే వారికి విషయాల పట్ల పట్టు పెరుగుతుందని వివిధ స్థాయిలలో నిర్మింపబడే పలు పోటీలలో విజయాలను చాలా సులభంగా సాధించగలుగు తారని అన్నారు. విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని తెలిపారు. యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలి



బాల్కొండ,ఏప్రిల్ 14(మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో, అన్ని గ్రామాలలో బిజెపి పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో, ఆయా గ్రామాల బూత్ స్థాయి కార్యకర్తల సమక్షంలో అంబేద్కర్ జయంతి వేడుకలను బిజెపి అధ్యక్ష కార్య వర్గ సభ్యులు, నాయకులు సోమవారం రోజున అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని మండల కేంద్రాల్లో అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి విగ్రహాలకు పూజా కార్యక్రమాలు, నిర్వహించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్, ఏర్గట్ల, మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్ , ఏర్గట్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, ఆయా మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు, బూత్ స్థాయిపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు అంబేద్కర్ జయంతి సందర్భంగా మాట్లాడారు. దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అంబేద్కర్ ఆశయాల మేరకు దేశములోని అన్ని వర్గాల ప్రజల సమానత్వం, ప్రతి ఒక్కరికి న్యాయం, దేశ ఐక్యత అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ కృషిచేస్తున్నారని వారన్నారు. దేశంలోని యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి యువత కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి వేడుకలలో మోర్తాడ్, ఏరుగట్ల మండలాల పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్, ఏలేటి నారాయణరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు తీగల రమేష్ రెడ్డి, కస్పా లక్ష్మీనారాయణ, ఏలేటి సాయన్న,భోగదేవేందర్, లింగాల రాము గౌడ్, బొబిడి మోహన్, జెడి చిన్నారెడ్డి, కుంట శీను, తక్కురి సాగర్, ప్రకాష్, పాల్దే సాగర్, జక్కం పృథ్వీరాజ్, బొందిలా చంద్రశేఖర్, ఎమ్మాజీ మురళి గౌడ్, గంగాధర్, శివానంద్, సబ్బాని సంపత్ కుమార్, దొనకల్ శ్రీనివాస్ రెడ్డి, సుంకేట్ వడ్డం ప్రసాద్,ఆయా మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు



కామారెడ్డి అర్బన్, ఏప్రిల్ 14 ( మనం న్యూస్): రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిలా కేంద్రంలోని అశోక్ నగర్ వాసవి ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ, అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందనీ, భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము లను రాష్ట్రపతి చేసిందనీ అన్నారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసిందనీ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందనీ అన్నారు. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందనీ కొనియాడారు.

## సెయింట్ జార్జ్, పారడైజ్ విద్యాసంస్థలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



కొత్తపల్లి, ఏప్రిల్ 14 (మనం న్యూస్): కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల పారడైజ్ విద్యాసంస్థలలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ ఆయన సేవలు కొనియాడారు, అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ వసంత , భార్గవ్ , నిరంజన్ , వైస్ ప్రిన్సిపల్స్ మధు , ప్రసాద్ రెడ్డి , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడు

- జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




నిజామాబాద్ క్రైమ్, ఏప్రిల్ 14(మనం న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించడం మన అదృష్టమని జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. పోలీస్ శాఖ ఆద్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ కమీషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, హాజరై డా. బి.ఆర్. అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది.అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని, దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలో ని అంటరానితనము మరియు అసమానతలు రూపుమాపుటకు ఎంతో తోడ్పడిన ఘనత డా. బి.ఆర్. అంబేద్కర్‌కు దక్కుతుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువరానివని ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాని రచించి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి, ఆయన గుర్తు చేశారు.దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి విస్తరంగా ప్రచారంచేసి వాటిని సద్వినియోగపరిచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్ , నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం , ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్ , బషీర్ , వనజ రాణి, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ శేఖర్ బాబు ( ఎం టి ఓ ), శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్) , సతీష్ ( హోమ్‌గార్డ్స్ ) ఐ.టి కోర్ సిబ్బంది , సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోమ్ గార్డ్స్ సిబ్బంది పోలీస్ పిఆర్ఓ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లో డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



మహబూబ్ నగర్, ఏప్రిల్ 14 (మనం న్యూస్): డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించరు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి ఎస్పీ డి. జానకి అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ చిత్రపటానికి కూడా పూలమాల వేసి స్మరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప క్రాంతికారుడిగా నిలిచారు. ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయి. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు , ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ డీసీఆర్బీ రమణా రెడ్డి, పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, రవి, నగేష్ మరియు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు అంబేద్కర్ సేవలను గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

# భారత రత్న డా .బి.అర్.అంబేద్కర్ అందరివాడు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్, ఏప్రిల్ 14(మనం బ్యూరో): రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా .బి.అర్.అంబేద్కర్ అందరి వాడని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన, వెనుకబడిన వర్గాల ప్రజలు సమాన స్థాయికి వచ్చేంతవరకు రాజ్యాంగంలో ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించారని



ఆయన చెప్పారు. భారత దేశం లో రాజ్యాంగాన్ని ఖురాన్, బైబిల్, భగవత్ గీత లాగా ఆచరిస్తారని, అందుకే మన దేశంలో ఎటువంటి వైషమ్యాలు లేకుండా అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అన్నారు. అధికారంలో ఉన్న నాయకులు గానీ, చట్టాలు అమలు చేసే అధికారులు కానీ, అంబేద్కర్, పూలే స్ఫూర్తిని వాళ్ళు అర్థం చేసుకుంటే మన భారతదేశం అఖండంగా మిగతా దేశాల కంటే గొప్పగా నిలబడుతుంది అని ఆయన అన్నారు. అగ్ర వర్ణాలు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు అందరూ ఈరోజు సుఖసంతోషాలతో భారత దేశంలో ఉండగలుగుతున్నారంటే దానికి కారణం అంబెడ్కర్ చూపిన విధానం అని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ లో కేటాయింపులు జరపాలే, ఏ వర్గానికి కేటాయించిన బడ్జెట్ ను ఆ వర్గానికే కేటాయించి వారి అభివృద్ధికి కార్యాచరణ ఉండాలని 100% ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. అందుకే కేవలం కేవలం ఒక్క హన్వాడ మండలంలోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు చేస్తామని, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ప్రతి తాండకు కూడా రోడ్డు వేస్తున్నాం అని ఆయన చెప్పారు. వచ్చే సంవత్సరం లోగా కచ్చితంగా మిగిలిన రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అంబేద్కర్ ని చూస్తే తన చేతిలో ఒక పుస్తకాన్ని చేత పట్టుకున్నారంటే ఈ దేశంలో ప్రతి పేదవాడు చదువుకోవాలని సంకేతం అని, జ్ఞానాన్ని మీరు సంపాదించుకోవాలని , ముందుకు అడుగు వేస్తే ఇక వెనుక అడుగు మీరు వేయరని ఆయన చెప్పారు. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమన్నారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయుటకు అందరి సహకారం తనకు కావాలన్నారు. మీ పిల్లలను మంచిగా చదివించాలని, చదువు కుంటే భవిష్యత్తు బంగారు మాయమవుతుందని ఆయన చెప్పారు. జనవరి నెల లో విద్యా నిధి ఏర్పాటు చేశానని , ప్రతి నెలా తన జీతం నుంచి ఒక లక్ష రూపాయలు విద్యానిధిలో జమ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇప్పటికి 50 లక్షల రూపాయలు విద్యా నిధికి వివిధ రంగాల వ్యక్తుల నుంచి విరాళాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్.పి.రాములు, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వకీల్ భీమయ్య, నర్సింహులు, వెంకటేష్, సామెల్, యాదయ్య, రవికుమార్, చెన్న కేశవులు, శ్రీరాములు, బండారి రాములు, బాలపీరు, రఘునాథ్, చర్ల శ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మేధావి, మానవతావాది భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్. ఆదర్శప్రాయుడు

- మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి



బాల్కొండ, ఏప్రిల్ 14( మనం న్యూస్): ఆనాడు అంటరాని తనము, కులవివక్ష, పీడిత వర్గాల అణచివేత లాంటి జాడ్యాలు ఈ సమాజంలో ఉన్నప్పుడు,ఈ అసమానతలను దూరదృష్టి తో ముందే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రహించి వారిని సమాజంలో అందరితో సమానంగా జీవించేలా వారికి అన్ని హక్కులు దక్కేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన వేల్పూర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బాల్కొండ నియోజకవర్గం లోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తల సమక్షంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వగృహంలో చలో వరంగల్ పోస్టర్లను ఆవిష్కరించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సమాజంలో ప్రజల మధ్య అంతరాలు అసమానతలు లేకుండా అందరూ సమానంగా జీవించినపుడే వారికి మనం ఘనమైన నివాళి అర్పించినట్టు అని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఆయన స్ఫూర్తి ని తీసుకొని మనమందరం ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు అంబెడ్కర్ సూచించిన సమీకరించు, బోధించు,పొరాడు అనే విధానాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు.అంబెడ్కర్ గారు ఆనాడే కొత్త రాష్ట్రాలు ఏర్పడలంటే బలమైన వారు, ఎప్పుడు బలహీనులు వేరు పడుతాం అంటే ఒప్పుకోరు అని, రాష్ట్రాల ఏర్పాటు అసెంబ్లీ ద్వారా కాకుండా, పార్లమెంటరి ప్రక్రియ ద్వారానే రాష్ట్రాలు ఏర్పడాలని ఆర్టికల్ 3 ని రాజ్యాంగంలో పొందుపరిచారు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రపంచంలోనే ఎత్తైన 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహ నిర్మాణంలో నాకు భాగస్వామ్యం కలిగింది అని అన్నారు.గత రెండు సంవత్సరాలు గా ఈ ప్రభుత్వం అంబెడ్కర్ విగ్రహాన్ని ప్రజలకు అందుబాటులో తేకుండా, తాత్సారం చేస్తుంది అని, అలాగే అక్కడ జయంతి వేడుకలు జరపడం లేదు ఆయన పేర్కొన్నారు.రెండేళ్ల తరవాత ఈ సంవత్సరం పూలతో అంబేడ్కర్ విగ్రహాన్ని మొదటి సారి అలంకరించారు. ప్రజలకు 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహాన్ని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే దళిత విద్యార్థుల రీసెర్చ్ స్కాలర్స్ కొరకు,ఇతర జ్ఞానసముపార్జన కోసం,పోటీ పరీక్షలకు పోటీ పడే విద్యార్థులకు దళిత స్టడీ సెంటర్ ను కూడా నిర్మించడం జరిగింది.అలాగే 14 అడుగుల అంబెడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయదం జరిగింది అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సెంటర్ ను కూడా ప్రభుత్వం ఇంకా వాడుక లోకి తేవడం లేదు.తొందరగా ప్రారంభించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి

చిగురుమామిడి, ఏప్రిల్ 14 (మనం న్యూస్): తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టీ సెర్ప్ ఆధ్వర్యంలో చిగురుమామిడి,బొమ్మనపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గాగిరెడ్డిపల్లిలో మండల పరిషత్ సూపరిండెంట్ ఎండీ ఖాజా మోయినుద్దీన్,ఇందుర్తి లో ఎంపీవో బండ రాజశేఖర్ రెడ్డి, ఓగులాపూర్ లో వివో అధ్యక్షురాలు ఎంద్రా మహేశ్వరి లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తేమ శాతం 17శాతం లోపు,తాలు,చెత్త లేకుండా చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర 'ఏ' గ్రేడ్ క్వింటాలు కు 2320 రూపాయలు,కామన్ గ్రేడ్ ధర క్వింటాలుకు 2300రూపాయలు పొందాలని కోరారు.ఈసారి సన్నాలకు రూపాయలు ఐదువందల రూపాయల బోనస్ ధర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తాడ స్వరూప రాణి,వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, మాజీజడ్పీటీసీ గీకురురవీందర్,ఏపియం మట్టెల సంపత్, సీసీలు సత్యానారాయణ, వెంకటేశ్వర్లు, గంప సంపత్ కుమార్, వివో కమిటీ మెంబర్లు, వివోఏ లు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 135 యూనిట్ల రక్త సేకరణ

- అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన సేకరణ కార్యక్రమంలో సాధించిన ఘనత
- రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం
- జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్



**కామారెడ్డి, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆదర్శంగా నిలవడం జరిగిందని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు,ఈ శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన డాక్టర్ బాలు, జమీల్ హైమాద్, శివాజీ లకు తలసేమియా పురస్కారాలను అందజేసి సన్మానించడం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించడమే కాకుండా రక్తదానం చేసిన ఎంఈఓ రామస్వామి,ఎస్త్రు వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిజాం,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కపిల్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ లు మాట్లాడుతూ., రాష్ట్ర చరిత్రలోనే ఒక మండలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని ఇప్పటివరకు ఎక్కడ సేకరించడం జరగలేదని అలాంటి గొప్ప సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చి రక్తదానం చేసిన వారందరికీ,జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరానికి జ్యూస్ బాటిల్లను, వాటర్ బాటిల్ లను అందజేసిన ముస్త్యాల రమేష్ మరియు ఐవిఎఫ్ కల్చరల్ విభాగం డివిజన్ చైర్మన్ వందనపు శైలేందర్, ఏంఎన్సి డిప్యూటీ మేనేజర్ చింతల సరిత కు ప్రత్యేక కృతజ్ఞతలు నిర్వాహకులు తెలియజేశారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నాలుగు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని, భారతదేశంలోనే తలసేమియా చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత కూడా కామారెడ్డి జిల్లాకి దక్కిందని దీనికి గాను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా చోటు దక్కించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, అద్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ, ఎర్రం చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ, మాజీ సర్పంచ్ సంజీవులు,మాజీ ఏఎంసీ చైర్మన్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కొంగల వెంకటి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మండల చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, సేవాదళ్ సంఘ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యూత్ సబ్యులు చిరంజీవి, మహిపాల్, సంతోష్, సంజీవులు, సురేష్, రవి, టిఎన్ జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగం, డిటిఎఫ్ అధ్యక్షులు ప్రభాకర్,కార్యదర్శి దేవ్లా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

- తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ అవంతి కుమార్

**నిజామాబాద్, ఏప్రిల్ 14(మనం న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నగరంలోని పులాంగ్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి తెలంగాణ జాగృతి నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి నాయకులు అవంతి కుమార్ మాట్లాడుతూ..బాబాసాహెబ్ అంబేద్కర్ గా ప్రసిద్ధి చెందిన బిఆర్ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త, ఆ కాలంలో అంటరానివారిగా పరిగణించబడే దళిత సమాజం యొక్క హక్కుల కోసం పోరాడారు.భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ మహిళల హక్కులు మరియు కార్మికుల హక్కుల కోసం కూడా



వాదించారు.స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయ, న్యాయ మంత్రిగా గుర్తింపు పొందిన అంబేద్కర్, భారత గణతంత్ర భావనను నిర్మించడంలో చేసిన కృషి అపారమైందన్నారు. డాక్టర్ అంబేద్కర్ కుల వివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారు మరియు స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం ఆధారంగా సమాజాన్ని సృష్టించడానికి కృషి చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతిలో ఆయన ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయి. అంబేద్కర్ జయంతి కేవలం ఒక చారిత్రక వ్యక్తి జ్ఞాపకార్థం కాదు ఆయన నిలబెట్టిన విలువలను - విద్య, సాధికారత మరియు సామాజిక సామరస్యాన్ని - నిలబెట్టడానికి ఇది ఒక జ్ఞాపకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు లక్ష్మీనారాయణ భరద్వాజ్ , జైపాల్ , సాయికృష్ణ , మహిళా నాయకులు రేఖ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు..



**కామారెడ్డి, ఏప్రిల్ 14 ( మనం ప్రతినిధి):** అంబేద్కర్, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం కామారెడ్డి జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఆదేశాల ప్రకారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహ రెడ్డి, కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పి కె నరసింహ రెడ్డి మాట్లాడుతూ., డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రత్న, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన అవిశ్రాంత కృషి మరియు సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకం అని, ఆ మహనీయులను స్మరిస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఏఎస్పి బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ., యువత అంబేద్కర్ జీవితం, బోధనల నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, ఇన్స్పెక్టర్ జార్జ్, ఆర్ఐ. కృష్ణ, ఆర్ఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పేదింటి కుటుంబానికి వరం

- బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్



**భీంగల్ ,ఏప్రిల్ 14(మనం న్యూస్):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉగాది నుండి అమలుపరుస్తున్న సన్న బియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరంగా మారిందని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. సోమవారం భీంగల్ మండలం మెండోర గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులైన పందిరి విజయలక్ష్మి- బాలకిషన్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి రేషన్ బియ్యంతో వండిన భోజనాన్ని గ్రామస్తులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా పేదల ఇంట్లో ప్రతిరోజు పండగ ఉండాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. పేదలు కడుపునిండా తిని వారి కళ్ళలో వెలుగులు చూడాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సాహసోపేతంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొని పేద ప్రజలందరి ఆకలి తీరుస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు బియ్యం కాదు నూకలు పంపిణీ చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారి ఆరోపణలు అర్థరహితమని అన్నారు. మేలైన మంచి బియ్యాన్ని రేషన్ షాపులలో పంపిణీ చేస్తున్నామని ప్రజలందరికీ సన్న బియ్యం అందుతున్నాయని రేషన్ బియ్యం తోనే వంటలు చేసుకొని తింటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులకు ఏమైనా అనుమానం ఉంటే బాల్కొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోకైనా రావాలని ఏ లబ్ధిదారుడి ఇంటికైనా వెళ్లి వారి ఇంట్లో అన్నం ఏ విధంగా ఉందో చూద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిషనర్ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా?

- మున్సిపల్ కమిషనర్ పై విమర్శల వెల్లువ
- రాజ్యాంగ నిర్మాతను గౌరవించుకోవడం అందరి బాధ్యత
- మున్సిపల్ కమిషనర్ పై మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య ఆగ్రహం

**బోధన్, ఏప్రిల్ 14(మనం న్యూస్):** అంబేద్కర్



జయంతిని అధికారికంగా జరపాలని అదేశాలు ఉన్నా.. మున్సిపల్ ఆధికారులు ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయం అని బోధన్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య అన్నారు.సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల సొంత డబ్బులు ఖర్చు పెట్టమని తాము అడగటం లేదని అన్నారు. గతంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అధికారికంగా ఏర్పాట్లు చేసేవారని అన్నారు. అంబేద్కర్ జయంతిని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతర్ చేయడం కమిషనర్ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి వేసిన పూలమాలనే తిరిగి వేయటం అంబేద్కర్ ని అవమానించటమే అవుతుందని అన్నారు. కనీసం మంచి నీరు, టెంట్లు, కుర్చీలు కూడా వేయలేని దుస్థితిలో మున్సిపల్ అధికారులు ఉన్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ తన తీరు మార్చుకోవాలని తన సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అంబేద్కర్ జయంతికి నిధులు వెచ్చిస్తుందని ఆయన అన్నారు.

## జాతీయం- అంతర్జాతీయం

# వక్ఫ్ రూల్స్‌ను కాంగ్రెస్ తమ స్వార్థానికి మార్చేసింది: మోడీ

**ఛండీగఢ్, ఏప్రిల్ 14:** అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటోందని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోడీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని



ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు.

హరియాణాలోని హిస్సార్ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ప్రధాని మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటూ.. ఆయన పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు.

పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఉక్రెయిన్కు వచ్చి ఏం జరుగుతోందో చూడండి.. ట్రంప్నకు జెలెన్స్కీ ఆహ్వానం

**కీవ్, ఏప్రిల్ 14:** రష్యా దాడి వల్ల జరిగిన వినాశనాన్ని కళ్లారా చూడాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కోరారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ మాస్కో భారీగా దాడులకు పాల్పడుతోంది. ఆదివారం సుమీ నగరంపై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడం వల్ల 34 మంది మృతి చెందగా.. 117 మంది క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాట్లాడుతూ.. రష్యా చేసిన దాడి వల్ల జరిగిన వినాశనాన్ని ఇక్కడికి వచ్చి కళ్లారా చూడాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్‌ను కోరారు. ఈ పర్యటనతో అయినా పుతిన్ చేస్తున్న విధ్వంసాన్ని ఆయన అర్థం చేసుకొని.. ఎటువంటి వారితో ఒప్పందం చేసుకున్నారో తెలుసుకుంటారని అన్నారు.

''యుద్ధాన్ని ముగించాలని పుతిన్ ఎప్పుడూ కోరుకోలేదు. మా దేశాన్ని పూర్తిగా నాశనం చేయాలని చూస్తున్నాడు. అందుకే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మాస్కో మాపై దాడులు చేస్తోంది. నేను పుతిన్‌ను నమ్మనని చాలాసార్లు అమెరికా అధ్యక్షుడితో చెప్పాను. రష్యా మారణ హోమంలో అనేకమంది చనిపోతున్నారు. దయచేసి ఏవైనా నిర్ణయాలు తీసుకొనే ముందు, చర్చలు చేపట్టేముందు వారిని చూడటానికి రండి.



దాడులు జరుగుతున్న ఏ నగరంలో అయినా మీరు పర్యటించవచ్చు'' అని జెలెన్స్కీ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఉక్రెయిన్ ప్రజలను హత్య చేస్తూ.. దేశంలో మారణకాండ సృష్టిస్తున్న పుతిన్ అంటే తనకు చెప్పలేనంత ద్వేషం ఉందని అన్నారు. అయితే ఈ శత్రుత్వం వల్ల యుద్ధాన్ని కొనసాగించడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. న్యాయమైన శాంతిని సాధించడమంటే మన సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని కోల్పోకుండా ఉండడమే అని అన్నారు. తమ నుంచి రష్యా లాక్కున్న భూభాగాలని తిరిగి పొందడానికి కృషి చేస్తానని జెలెన్స్కీ తెలిపారు.

ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇందులోభాగంగా రష్యా, ఉక్రెయిన్ దేశాధినేతలతో చర్చలు జరిపిన అమెరికా అధ్యక్షుడు 30 రోజుల కాల్పుల విరమణను ప్రతిపాదించారు. అందుకు కీవ్ అంగీకరించగా.. మాస్కో సూత్రప్రాయంగా ఒప్పుకొంది. అయినప్పటికీ ఇరువర్గాలు దాడులను కొనసాగిస్తున్నాయి. వారం రోజుల్లో మాస్కో కీవ్‌పై భారీస్థాయిలో విరుచుకుపడింది. మట్టల ఆదివారం సందర్భంగా ఉక్రెయిన్ ప్రజలు పండగ చేసుకుంటున్న సమయంలో రష్యా క్షిపణి దాడులకు పాల్పడడంతో 20మంది మృతి చెందగా వందల సంఖ్యలో గాయాలపాలయ్యారు. ఈ దాడులను జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని డిమాండ్ చేశారు. రష్యాపై ఒత్తిడి లేకుండా.. శాంతిస్థాపన అసాధ్యమన్నారు. ఓ ఉగ్రవాదితో ఏవిధంగా వ్యవహరిస్తారో.. రష్యాపై అటువంటి వైఖరి అవసరమన్నారు.

# మోడీ ప్రభుత్వంలో అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం: మల్లిఖార్జున ఖర్గే

**ఢిల్లీ,ఏప్రిల్ 14:** బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

కేంద్రంలోని మోడీ సర్కార్, ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదని విమర్శించారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగ నిర్మాతకు శత్రువులని కీలక వ్యాఖ్యలు చేశారు.

''మోడీ ప్రభుత్వంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం.



ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం వారికి లేదు. ఆయన వారసత్వంపై పెదవి విరుస్తున్నారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్లు కారణం. ఈ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారు'' అని ఖర్గే వ్యాఖ్యానించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా కులగణన అవసరాన్ని ఖర్గే నొక్కి చెప్పారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని అన్నారు. ''రాజ్యాంగం.. పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం. 2011 జనాభా లెక్కల ప్రకారం కేంద్రం విధానాలను రూపొందిస్తోంది. కానీ, 2021 జనాభా లెక్కల గురించి ఇంతవరకు జాడ లేదు. సాధారణ జనాభా లెక్కలతో పాటు ఏ విభాగంలో ఎంత పురోగతి సాధించామో తెలుసుకోవడానికి కులగణన ఉపయోగపడుతుంది. అందుకే కాంగ్రెస్ తన డిమాండ్ వినిపిస్తోంది'' అని అన్నారు.

# రూ.5-10 లక్షలకు పసిబిడ్డల విక్రయం..

- ఢిల్లీలో ముఠా అరెస్టు

**ఢిల్లీ, ఏప్రిల్ 14:** అప్పుడే పుట్టిన పసి బిడ్డలను ఢిల్లీ, ఇతర నగరాల్లో విక్రయిస్తున్న ముఠా సభ్యులను ఢిల్లీలోని ద్వారకా పోలీసులు అరెస్టు చేశారు. నవజాత శిశువులను అపహరించి.. ధనవంతులకు రూ.5-10 లక్షలకు విక్రయిస్తున్న ఓ ముఠాను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి నాలుగు రోజులున్న ఇద్దరు చిన్నారులను రక్షించినట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్, రాజస్థాన్, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులే లక్ష్యంగా ఈ ముఠా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఇప్పటివరకు దాదాపు 35 మంది చిన్నారులను విక్రయించింది. ఇటీవల ద్వారకా జిల్లాలోని ఉత్తమ్‌నగర్‌లో కొందరు వ్యక్తులు ఓ శిశువును విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకోవడంతో ఈ ముఠా గుట్టు రట్టయ్యింది. అపహరించిన శిశువులను ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న మురికివాడల్లో ఉంచి.. పిల్లలు లేని ధనవంతులకు రూ.5 నుంచి రూ.10 లక్షలకు విక్రయిస్తున్నారు. వారి నుంచి ఇద్దరు నవజాత శిశువులను కాపాడామని.. చిన్నారులు గుక్కపట్టి ఏడుస్తున్నా పట్టించుకోకుండా నిందితులు వారి విక్రయానికి ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. మురికివాడల్లోనే కాకుండా దేశ రాజధానిలోని ధనవంతుల నివాస ప్రాంతాల్లో కూడా ఈ ముఠాకు విస్తృతమైన నెట్‌వర్క్ ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ రాకెట్లో కొందరు వైద్యుల సహకారం కూడా ఉండొచ్చని అనుమానిస్తున్నారు. శిశువులను ఎవరెవరికి విక్రయించారనే విషయాన్ని తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ట్రంప్ హత్యకు డబ్బులివ్వలేదని.. తల్లిదండ్రులను కాల్చి చంపాడు..!

**విస్కాన్సిన్, ఏప్రిల్ 14:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను హత్య చేసేందుకు డబ్బులు సమకూర్చలేదని.. ఓ యువకుడు తల్లిదండ్రులనే చంపేశాడు. తల్లిదండ్రులను అతి దారుణంగా కాల్చి చంపిన కేసులో 17 ఏళ్ల యువకుడిని అమెరికా పోలీసులు గత నెల అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తులో తెలిసిన వాస్తవాలు చూసి అధికారులు ఉలిక్కిపడ్డారు. అధ్యక్షుడు ట్రంప్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నిన ఆ యువకుడు.. అందుకు డబ్బులు ఇవ్వట్లేదనే కారణంతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ మేరకు ఫెడరల్ వారెంట్‌లో పేర్కొన్నారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల నికిటా క్యాసప్.. ఈ ఏడాది ఫిబ్రవరి 11న తన తల్లి టటియానా, సవతి తండ్రి డొనాల్ మేయర్‌ను తమ నివాసంలోనే అతి దారుణంగా తుపాకీతో కాల్చి చంపాడు. అనంతరం కొన్ని వారాల పాటు మృతదేహాల పక్కనే నివసించాడు. ఆ తర్వాత 14వేల డాలర్ల నగదు, పాస్‌పోర్ట్ ఇతర వస్తువులు తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతడి ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకోగా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో గత నెల కాన్సస్‌లో నిందితుడు నికిటాను పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో అతడి గురించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్థిక



అవసరాలు, స్వేచ్ఛ కోసమే అతడు తల్లిదండ్రులను చంపినట్లు తెలిసింది. అంతేకాదు.. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను చంపేందుకు అతడు కుట్ర పన్నినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. ఈ కుట్ర గురించి తల్లిదండ్రులకు తెలియడంతోనే వారిని నిందితుడు హత్య చేసినట్లు తెలిసింది. వారిని చంపేసిన తర్వాత ఆ యువకుడు ఓ డ్రోన్, ఇతర పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడు. ఓ రష్యా వ్యక్తితో కలిసి ఈ ప్లాన్ వేసినట్లు సమాచారం. టిక్‌టాక్, టెలిగ్రామ్ వంటి సోషల్‌మీడియా యాప్‌లలో ఇతడు సంభాషణలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. డోనాల్డ్ ట్రంప్‌ను చంపి ఉక్రెయిన్ పారిపోవాలని అతడు ప్రణాళిక వేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# మోసపోయి.. అరి గోస

- కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 20 ఏండ్లు వెనక్కి
- స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నపరిస్థితి
- ఈ నెల 27న వరంగల్ బి ఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి
- మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల పిలుపు





సూర్యాపేట, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలు విఫలమై ప్రజలు హరిగోస పడుతున్నారని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సూర్యపేట నియోజకవర్గ ముఖ్య నేతలకు భవిష్యత్ కార్యాచరణ పై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...చరిత్రలో నిలిచిపోయేలా బి ఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించబోతున్నామని కేటీఆర్ పిలుపుతో స్వచ్ఛందంగా తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణుల దండు కదులుతుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినాయకుడు కెసిఆర్ ఉపన్యాసం కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు అని స్పష్టం చేశారు. అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందిన ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ పాలన రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు.నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రజల ముందు ప్రభాస్ ఫాలో అయిందని.అన్ని రంగాల ప్రజల్లో ఆ పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రామాల్లో పట్టణాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రులు ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్న పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా రైతుబంధు రైతు భరోసా రైతు బీమా రుణమాఫీ పూర్తికాలేదు దీంతో రైతులు తీవ్ర నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారని వెల్లడించారు. అదేవిధంగా ఆసరా పింఛన్లు పెంచకపోగా ఉన్నపించన్లు సమయానికి అందించకపోవడం జరుగుతుంది.ఎన్నికల ప్రచారంలో అడ్డగోలుగా మేనిఫెస్టో ద్వారా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాయమాటలకు మోసపోయిన ప్రజలు గోస పడుతున్నారని అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని మరోసారి స్పష్టం చేశారు.నీళ్లు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతోకొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతల గోసలు వర్ణాతీతమని అలాగే రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కెసిఆర్ అన్న మాటలే కళ్ళముందు కనబడుతున్నాయని చెప్పారు. గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ దే.. ఆయన నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్టాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్ది నిలబెట్టామన్నారు.అటువంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని అన్ని ప్రజలు బాధపడుతున్నరు ఇంకా ఈ కాంగ్రెస్ పాలనలో మూడున్నర ఏండ్లు ఎట్లా బతకాలో అని అన్ని రాష్ట్ర జనం ప్రశ్నార్థకంగా ఉన్నరు. ఎప్పటికైనా తెలంగాణ రాష్టానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ప్రజలు నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు.అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తూ ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విరాళం అందజేసిన విశ్రాంత ఉద్యోగి ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే బి ఆర్ఎస్ రజతోత్సవ సభకు విశ్రాంత ఉద్యోగి గులాబీ పార్టీ అభిమాని నరసింహ చారి సతీసమేతంగా వచ్చి తన వంతు సాయంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వెయ్యి పదహార్లు రూపాయలను సభ నిర్వహణ కోసం మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి చెక్కుద్వారా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమం తలపెట్టిన మొదటినుంచి తమ వంతు సహాయ సహకారం అందిస్తున్నామని.. త్వరలోనే కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పెట్టిస్తాడని ఆకాంక్షించారు. గులాబీ పార్టీలో భారీ ఎత్తున చేరికలు నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్ ఎస్ మండలం మంగలి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సుమారు 70 మంది ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ లునావత్ నాగరాజుకు అదేవిధంగా ఆయన అనుచర వర్గానికి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్.పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, పిఎసిఎస్. చైర్మన్ కొణతం. సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ బొల్లె జానయ్య, మాజీ వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు ధన సింగ్, క కందగట్ల గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు పోషణ పెల్లి రాజశేఖర్, బాలాజీ నాయక్, మంగి నాయక్, అమృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు మామిడి తోటలకు భారీ నష్టం



కోదాడ,ఏప్రిల్ 14 (మనం న్యూస్): కోదాడ మండల పరిధిలోనే కాపుగల్లు గ్రామములో ఆదివారం సాయంత్రం వచ్చిన వర్షం,ఈదురు గాలులకు మామిడి తోటలలో కాయలు,కొన్ని తోటలలో మామిడి చెట్లు వెర్లతో పాటు కూలి పోవటం జరిగినది.వీటితో పాటు వరి పొలాలు కుడా అకాల వర్షం,గాలి వానకీ వడ్లు రాలిపోయినాయి అరుగలం పండించిన పంట నేలా పాలు కావడంతో రైతులు దిగ్బంతికి గురి అవుతున్నారు హార్టీ కాల్చర్,అగ్రికల్చర్ అధికారులు స్పందించి రైతులను ఆదు కోవాలని మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగరావు కోరారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్



పెన్ పహాడ్, ఏప్రిల్ 14 (మనం న్యూస్): మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భారత పౌరులకు కావలసిన హక్కులు అందించిన ప్రదాత అంబేద్కర్ అని అన్నారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు మన దేశం సమిష్టిగా ముందుకు సాగుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో పాటుపడ్డారని అన్నారు. యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా క్రమశిక్షణతో ప్రయత్నించాలని, అనుకున్నది సాధించేవరకు ఓర్పుతూ ఉండాలని సూచించారు. చదువు చాలా ముఖ్యమైనదని, విద్యను అభ్యసించడంలో అలసత్వం ప్రదర్శించోద్దన్నారు.మరో ముఖ్య అతిథి టిపిసిసి కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ మహోన్నతుడని, అణ గారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయమని, ఆయన మన కోసం రాజ్యాంగం అందించిన గొప్ప వ్యక్తి అని అంబేద్కర్ ను స్మరించుకున్నారు. నేడు విద్యను అభ్యసిస్తున్నా, ఉద్యోగం చేస్తున్న, రాజకీయ రంగంలో పదవులు పొందుతున్న అదంతా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చలవే అని గుర్తు చేశారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమన్న మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా అన్నింటికీ మించి సామాజిక సంఘసంస్కర్తగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఇవన్నీ కూడా అంబేద్కర్ ఉన్నతమైన విద్యను అభ్యసించడం వల్లనే సాధ్యమైందని కావున మనమందరం, మూఢనమ్మకాలను వీడి విద్యను ప్రోత్సహించాలని కోరారు. చిన్నారులు, యువత విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఇష్టంతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించుటకు ప్రోత్సహించాలనీ సూచించారు దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ఇన్చార్జ్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచానికే దిక్సూచి, మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన కృషి , ఆయన పోరాటాల ఫలితంగానే అసమానతలు లేకుండా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. ఆయన చూపిన బాటలో నడవాలని యువతకు సూచించారు. పలువురు వక్తలు మాట్లాడారు ఈ కార్యక్రమంలో దళిత న్యాయవాది ములుగూరి సోమశేఖర్, మాజీ సర్పంచ్ ఊరుకొండ రాధాకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ గూడపూరి రవి, టిఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడపూరి ఉపేందర్, ఆర్ఎంపి ల సంగం మండల అధ్యక్షుడు గద్దల వెంకన్న, డి వి ఎస్ యు మండల అధ్యక్షులు ఒగ్గు గోపి, పల్లె పంగి విజయ్, మొలుగూరి బాబు, చిన్నపంగి నాగరాజు, గూడపూరి శ్రీనివాస్, ఒగ్గు రవి, యల్లయ్య, ఒగ్గు సైదులు , దాసరి కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి గ్రామం ఓ నికాసైన నాయకుడిని కోల్పోయింది



- విక్రమ్ రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటు
- ఘనంగా విక్రం రెడ్డి దశదినకర్మ
- హాజరైన వివిధ పార్టీ ముఖ్యులు

తుంగతుర్తి, ఏప్రిల్ 14,(మనం న్యూస్ ): గాయం విక్రం రెడ్డి మరణంతో వెంపటి గ్రామం ఆత్మీయుడిని, మంచి నాయకున్ని కోల్పోయిందని, గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని వివిధ పార్టీల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన వెంపటి గ్రామ మాజీ సర్పంచ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాయం విక్రమ్ రెడ్డి దశదిన కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై విక్రమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ... గత 40 ఏండ్లుగా విక్రమ్ రెడ్డి తన గ్రామానికి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన వివిధ పార్టీల కొనసాగినప్పటికీ ఆయా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు అటు ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నారు. విక్రమ్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారంతోపాటు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. విక్రమ్ రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడూ మన మనస్సుల్లో, ఈ ప్రజల గుండెల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన రాష్ట్ర జిల్లా మండల నాయకులు వెంపటి గ్రామ ప్రజలు, విక్రమ్ రెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'జెడ్పీహెచ్ఎస్' సోమారం పూర్వ విద్యార్థుల 'అపూర్వ' సమ్మేళనం..



నేరేడుచర్ల, ఏప్రిల్ 14 మనం న్యూస్ : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో సోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమారంలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థులంతా 25వసంతాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని గత మధుర స్మ ృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలు, అర్హత, అంకితభావం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులంతా తాము చదువుకున్న పాఠశాలలో పనిచేస్తున్నారని అన్నారు. ఉత్తమ విద్యను అందించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలువేసిన పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులందరూ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పెరమయ్య, ఎలీషా, పూర్వ విద్యార్థులు వల్లభ దాస్ వెంకటేశ్వర్లు,మతీన్, ఉపేందర్, ఖాజామైనోద్దీన్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి




కోదాడ,ఏప్రిల్ 14(మనం న్యూస్):స్థానిక ఎమ్మెస్ కళాశాలలో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క) ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్,టీఎస్ఆర్జెసి ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రంలో ఘనంగా భారతరత్న,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగ రెడ్డి,తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాయపూడి వెంకటేశ్వరరావు, ఆస్క వ్యవస్థాపక అధ్యక్షులు బల్గూరి దుర్గయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వంతో పాటు సాంఘిక, ఆర్థిక,రాజకీయ సమ న్యాయం ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డా,బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మా వినమ్ర పూర్వక నివాళులు తెలియజేస్తూ విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరుకొని ఈ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాయపూడి చిన్ని మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు,బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయ,సామాజిక, ఆర్థిక,ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలని కోరారు.ఆస్క వ్యవస్థాపక అధ్యక్షులు బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా నిరాశ నిస్పృహల్లో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం కలిగించి దేశ ప్రజలందరికీ జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని,ఈ అట్టడుగు వర్గాల నుండి అభివృద్ధి చెందిన అందరూ పే బ్యాక్ టు సొసైటీ ద్వారా దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆస్క ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు,పోలీస్ కానిస్టేబుల్ కుర్రి నాగరాజు,కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు,గౌరవ సలహాదారులు నందిపాటి సైదులు,ఫ్యాకల్టీ చెరుకుపల్లి కిరణ్, కన్నయ్య,షరీఫ్,గిరి ప్రసాద్,మీసాల రవి, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన అధికారులు

- నిలబడిన భారీ కేడ్లు...




భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14 (మనం న్యూస్): పోచంపల్లి మండలంలోని జలాల్పురం చెరువు కట్టపై ప్రమాదం జరగకుండా భారికేడ్లును ఏర్పాటు చేసారు. ఇది పోచంపల్లి నుండి కొత్తగూడెం కి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో రాత్రి వేళల్లో ఈ చెరువుకట్ట పై ఉన్న మూలమలుపుని గమనించకుండా చాలా వాహనాలు చెరువులోకి దూసుకెళ్లాయి, ఈ మధ్యన ఒక కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు మృతి చెందారు. అయితే ఇకపై ప్రమాదం జరగకుండా చెరువు కట్టపై రక్షణ కవచముల భారికెడ్లు ను ఏర్పాటు చేశారు.అయితే ఈమధ్య కురిసిన వర్షాలు మరియు ఈదురుగాలులకు అవి కింద పడిపోవడంతో ఈ రహదారి మరల ప్రమాదకరంగా మారింది అయితే దీనిని గమనించిన మనం ప్రతినిధి ఏప్రిల్ 9 గురువారం మనం దినపత్రికలో వార్తను ప్రచురించడం జరిగింది.దీనికి స్పందించిన అధికారులు పోలీసు సిబ్బంది భారికేడ్ల ను తిరిగి నిలబెట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఈదురు గాలులకు భారికేడ్లు పడిపోయిన మాట వాస్తవమేనని మరల నిలబెడితే ఆ ఈదురు గాలులకు అవి ఎగిరి వాహనదారులక మీద పడే ప్రమాదం ఉండడంతో వాటిని పక్కన పడుకోబెట్టమని వారు తెలిపారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే నేను ఎమ్మెల్యే అయ్యా

- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి, ఏప్రిల్ 14 (మనం న్యూస్): తుంగతుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు .అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన నేను ఎమ్మెల్యేగా ఉన్నానని ప్రతి ఒక్కరు ఆయన రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు మూఢనమ్మకాలను విడనాడి విద్యను ప్రోత్సహించాలని హక్కులు కల్పించిన మహనీయుడు ఆదర్శప్రాయుడు అని కొనియాడారు. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం ,సౌభ్రత్వత్వంతో పాటు సాంఘిక ,ఆర్థిక ,రాజకీయ ,సమ న్యాయం ఉండాలని తన జీవితాన్ని జాతికి అంకితం చేసిన రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. యువత అంబేద్కర్ ఆశలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు.

సమాజంలో తను ఎదుర్కొన్న కుల వివక్షతో అంబేద్కర్ ను శక్తివంతుడుగా తయారు చేసిందని తాగే నీళ్ల దగ్గర నుండి ప్రారంభమైన అవమానం తదనంతరం లెక్కకు దొరకని అంతరాలను సరి చేశాడని అవమానాలు ఎదుర్కొన్న చోటనే హక్కులను సాధించుకోవాలనే దృఢ సంకల్పంతో అంతరాలకు కారణమైన మూలాలను అవమానాలకు గురవుతున్న అణగారిన దళిత వర్గాల జీవితాలలో గౌరవం మరియు మానవ విలువలు నింపడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయమనే భావనలను బలమైన ఆయుధాలుగా ఎంచుకొని మానవతా పోరాటానికి నాంది పలికాడని వివక్షతలు లేని సమసమాజ స్థాపన ధ్యేయంగా సామాజిక పోరాటాలకు పదును పెడుతూ బలహీనవర్గాల ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన మహావృక్షం అంబేద్కర్ అన్నారు. భారతదేశంలో అస్ప ృశ్యత, అంటరానితనం, కుల వివక్షత, సామాజిక దోపిడి వంటి అసమానుతులపై అక్షర యుద్ధం చేసిన యోధుడని భారతదేశంలో గర్వించదగిన సమ సమానత్వ స్వాప్నికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అందరూ ఆయన చూయించిన మార్గంలో నడవాలన్నారు. పెద్ద ఎత్తున యువత మహిళలు జై భీమ్ నినాదాలతో నీల రంగు జెండాలతో కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల యువజన అధ్యక్షులు పొన్నాల సృజన్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, దేవాలయ చైర్మన్ ఎనగందుల సంజీవ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రపంచం గర్వించే రాజ్యాంగం రచించిన మహోన్నత వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్

- మంచిర్యాలకు మహర్దశ
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మంచిర్యాల, ఏప్రిల్ 14 మనం ప్రతినిధిః ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్యహిత రాజ్యాంగం రూపొందించిన మహోన్నత వ్యక్తి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధిత శిలాఫలకాలను రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ కామర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దేశ ప్రజలు గర్వించేలా భారతరత్నగా అంబేద్కర్ ను గౌరవించుకోవడం జరిగిందని, అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధులు నుండి 72 లక్షల రూపాయల వ్యయంతో మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను శరవేగంగా చేయడం జరుగుతుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు 256 కోట్ల రూపాయల వ్యయంతో కార్మల్ పాఠశాల నుండి గోదావరి వరకు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 195 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు భవనాల శాఖ పరిధిలో 4 పనులు, మున్సిపాలిటీ శాఖ నందు 30 కోట్ల రూపాయలు, ఎన్.పి.డి.సి.ఎల్. శాఖ పరిధిలో 32 కోట్ల రూపాయలతో 4 పనులు, పంచాయతీరాజ్ పరిధిలో దాదాపు 17 కోట్ల రూపాయలతో 2 పనులు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. పరిధిలోని 31 పాఠశాలలలో 12 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 13 కోట్ల రూపాయల పనులు, సింగరేణి పరిధిలో 12 కోట్ల రూపాయలతో 2 పనులు కలుపుకొని మొత్తం 22 శిలాఫలకాలు ఆవిష్కరించడం జరిగిందని, మంచిర్యాల అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి

- దళిత పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్



ములుగు, ఏప్రిల్ 14,మనం ప్రతినిధిః రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని, దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్లో జరిగిన సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశంలో గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



- అదనపు కలెక్టర్ చందర్ నాయక్

కామారెడ్డి, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి)ః భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధి కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ జిల్లా గ్రంధాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేసి, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. అందరికీ న్యాయం జరిగేలా అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రిజర్వేషన్ ఫలాలు పదవులను అనుభవిస్తున్నామని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, ఈ.డి ఎస్ సి కార్పొరేషన్ దయానంద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య, వివిధ సంఘాల నాయకులు సహాయ సంక్షేమ అధికారి వెంకటేష్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ అధికారులు, కళాజాత బృందం పాల్గొన్నారు.

# మహనీయుడు అంబేద్కర్



- మంత్రి కొండా సురేఖ

వరంగల్, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి)ః సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ≂, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ లతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతూ సమానత్వానికి శిల్పి,రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోరాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని అన్నారు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అంబేడ్కర్ కలలుగన్న సమాజాన్ని సాధించుకుందామన్నారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేడ్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని గుర్తుచేశారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ...**

సామాజిక, ఆర్థిక, సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

### రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ



వరంగల్, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి)ః అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ అభిప్రాయ పడ్డారు.తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యం లో వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో రూపొందించిన పోస్టర్ (గోడ పత్రిక) పాంప్లెంట్ (కరపత్రం) ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పురవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చని, దేశసంపద ధ్వంసం కావచ్చని కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు. ఏదైనా అగ్ని ప్రమాదము సంబంధించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరికట్టొచ్చని ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపథ్యం లో అగ్ని ప్రమాదాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్ భోగి సువర్ణ సురేష్ దిడ్డి కుమారస్వామి డిఎఫ్ఒ కే వి సతీష్ కుమార్ ఎస్ఎఫ్ఒ రాజేశ్వర్ రావు జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ములుగు, ఏప్రిల్ 14, మనం ప్రతినిధిః భారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు, అణగారిన వర్గాల హక్కులకు మార్గదర్శకుడు, డా . బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్త గా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగా ను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్పి రవీందర్, ఆర్. ఐ లు స్వామి, వెంకటనారాయణ, తిరుపతి, ఆర్ఎస్ఐలు సంపత్ రావు, కనకయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బోధన్, ఏప్రిల్ 14( మనం న్యూస్)ః అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని సోమవారం బోధన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి డాక్టర్ అంబేద్కర్కు ఘనంగా నివాళులర్పించారు.ఈ వేడుకలో తహసీల్దార్ విట్టల్, ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య, నాయకులు తలారి నవీన్, దామోదర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఈశ్వర్, కొండ్రా వెంకటి, కారం స్వామి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు



నిజామాబాద్, ఏప్రిల్ 14( మనం న్యూస్)ః ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుమన్ కుమార్, శేఖర్ లు అన్నారు.ఈ రోజు డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని, టీఎన్జీవో జిల్లా కార్యాలయం లో, బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, స్మరించుకున్నానంతరం, నగరంలో గల పులాంగ్ చౌరస్తా లో ఉన్న, గౌరవ బాబాసాహెబ్ గారి భవ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం , రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.సతీష్ , జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు గారు, చిట్టి నారాయణరెడ్డి , జిల్లా కోశాధికారి దినేష్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పార్థసారథి, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్, సర్వే యూనిట్ జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్ , గురు చరణ్, స్వామి ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్ , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా



బోధన్, ఏప్రిల్ 14( మనం న్యూస్)ః భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదినాన్ని బోధన్ మండలంలోని గ్రామ గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, పట్టణాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన అమూల్యమైన సేవలను పలువురు నాయకులు, ప్రజలు స్మరించుకున్నారు.పట్టణంలోని శక్కర్ నగర్ లో హరిజన సుదర సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సమితి అధ్యక్షుడు పెరిక స్వామి మాట్లాడుతూ, బాబా సాహెబ్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మేధావిగా అంబేద్కర్ ను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అంబేద్కర్

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర, ఏప్రిల్ 14, (మనం న్యూస్)ః భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అంబేద్కర్ అని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని, అంబేద్కర్ చేసిన కృషికి ఆయన పుట్టినరోజును అంబేద్కర్ జయంతిని దేశం మొత్తం జరుపుకుంటారని అన్నారు.అంబేద్కర్ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రవి శంకర్ మాట్లాడుతూ మహనీయులను స్మరిస్తూ మాతృదేశానికి సేవ చేయడమే వారికి మనం ఇచ్చే ఘన నివాళి అని, అంబేద్కర్ ఆశయాల దిశగా ప్రతి ఒక్కరు ముందుగు సాగాలని అన్నారు.సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, అన్ని వర్గాల ప్రజలకు సమాన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. అంబేద్కర్ జీవితం, బోధనల నుండి ప్రేరణ పొంది, ఆయన ఆశయల దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు.అణగారిన బతుకులను ఆకాశానికి ఎగసేలా చేసిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టిన రోజు సందర్భంగా గంగాధర మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ని తరిమికొడదాం




- యువతని కాపాడుకుందాం
- మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు
- ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ఏటూరు నాగారం, ఏప్రిల్ 14 మనంన్యూస్)ః డ్రగ్స్ ని తరిమికొడదాం యువతని కాపాడుకుందాం. మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు అంటూ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు. ఏటూరు నాగారం మండలంలోనీ రామన్న గూడెం గ్రామంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో డ్రగ్స్. ఫోక్సో పై అవగాహన సదస్సు నిర్వహించారు. శిక్షణ పొందిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు గ్రామంలో తనిఖీ నిర్వహించారూ సందర్భంగా ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలిమత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ అన్నారు. డ్రగ్స్. పోక్స్ చట్టం.సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు గ్రామాలలో యువతను విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రామన్న గూడెం లో డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ అంబేద్కర్. స్వామి వివేకనంద లాంటి మహాత్ములను. ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది విద్యార్దులు. యువత తదితరులు పాల్గొన్నారు.



# IPL-2025



## నా ఇన్నింగ్స్‌కు విలువే లేదు : కరుణ్ నాయర్



కరుణ్ నాయర్ ఐపీఎల్ పునరాగమనం ఘనంగా జరిగింది. బ్యాటింగ్ పరంగా అద్భుతంగా ఆడాడు. అయితే, తాను ప్రాతినిధ్యం వహించిన ఢిల్లీ క్యాపిటల్స్ కు ఓటమి ఎదురుకావడం నిరాశపరిచిందని కరుణ్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో ముంబయితో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. వన్ డౌన్ లో వచ్చిన కరుణ్ నాయర్ 40 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అయితే, ఆఖర్లో వరుసగా మూడు రనౌట్లు కావడంతో ఢిల్లీ పరాజయం చవిచూసింది. తన ప్రదర్శనపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు కరుణ్ నాయర్ సూపర్ సమాధానం ఇచ్చాడు. ''నా ఇన్నింగ్స్ పై మాట్లాడటానికి ఏమీ లేదు. ఇప్పుడు పెద్ద ప్రయోజనమూ లేదు. మంచి ఆటతీరే ప్రదర్శించా. కానీ, నా టీమ్ ఓడిపోయింది. కాబట్టి, ఆ ఇన్నింగ్స్ కు విలువే లేదు. విజయం సాధించనప్పుడు ఎంత గొప్ప ఇన్నింగ్స్ అయినా వాల్యూ ఉండదు. ఈ సీజన్కు ముందు నేను ఐపీఎల్ లో ఆడతాననే నమ్మకంతోనే ఉన్నా. ఎప్పుడు అవకాశం వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగానే ఉన్నా. మనసులో మాత్రం క్రీజ్ లోకి వెళ్లాక అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించాలని భావించా. ఇన్నింగ్స్ ను వేగవంతం చేయడానికి కొన్ని బంతులు తీసుకున్నా. పవర్ ప్లేలో దూకుడుగా ఆడాల్సి ఉంటుంది. నేను మామూలుగా ఆడే షాట్లనే కొట్టా. నాకు అన్నీ కలిసొచ్చాయి. నా బ్యాటింగ్ పరంగా సంతోషంగానే ఉన్నా. మా జట్టు విజయం సాధించి ఉంటే ఇంకా బాగుండేది'' అని కరుణ్ వెల్లడించాడు.

**ఫాఫ్ లేని లోటు..**

''పవర్ ప్లేలో ఫాఫ్ డుప్లెసిస్ డేంజరస్ బ్యాటర్. అతడు లేని లోటును పూరించాల్సిన బాధ్యత నాది. బెంచ్ ఉన్న ఆటగాళ్లంతా తమ అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని తెలుసు. అందుకే మెంటల్లీ నేను కూడా నా ఛాన్స్ కోసం సిద్ధంగానే ఉన్నా. తుది జట్టు ఎంపిక ఎప్పుడూ కఠినమే. ఆ విషయంలో మేనేజ్ మెంట్ ఏం నిర్ణయం తీసుకున్నా గౌరవిస్తా. నా సన్నద్ధతను ఎప్పుడూ కొనసాగిస్తూనే ఉంటా. అవకాశం వచ్చినప్పుడు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తా'' అని వెల్లడించాడు.

## పార్క్ హయత్ హోటల్‌లో అగ్నిప్రమాదం.. సన్‌రైజర్స్ టీమ్‌కు తప్పిన ముప్పు

హైదరాబాద్ లోని పార్క్ హయత్ హోటల్ లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుకుంది. హోటల్ మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సిబ్బంది, అతిథులు భయాందోళనకు గురయ్యారు. అయితే ఇదే హోటల్లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు బస చేస్తోంది. ఈ ప్రమాద సమయంలో ఎస్ఆర్హెచ్ టీమ్ సభ్యులు హోటల్ లోనే ఉన్నారు. ప్రమాద విషయం తెలిసి ప్లేయర్లు, సపోర్టింగ్ స్టాఫ్ అక్కడి నుంచి ప్రత్యేక బస్సులో వెళ్లిపోయారు. ఇక సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హోటల్ కు చేరుకుని పొగలను అదుపు చేశారు. మొదటి అంతస్తులో విద్యుత్ వైర్లు కాలడంతోనే ప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా సన్రైజర్స్ హైదరాబాద్ తమ తదుపరి మ్యాచ్లో ఏప్రిల్ 17న వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్ తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం సన్రైజర్స్ టీమ్ సోమవారం సాయంత్రం ముంబైకి బయలు దేరాల్సి ఉంది. కానీ అంతలోనే ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో కాస్త వ ఖంద ంగానే ఎస్ఆర్హెచ్ టీమ్ చెక్ అవుట్ చేసింది. ఈ ఏడాది సీజన్లో సన్రైజర్స్ టీమ్ కాస్త తడబడుతోంది. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్లో రెండు విజయాలు మాత్రమే సాధించింది. అయితే ఆఖరి మ్యాచ్లో పంజాబ్ కింగ్స్పై మాత్రం రికార్డు విజయాన్ని ఎస్ఆర్హెచ్ అందుకుంది. 245 పరుగుల లక్ష్యాన్ని మరో 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ మ్యాచ్లో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ(141) భారీ సెంచరీతో చెలరేగాడు.

## ఎన్టీఆర్ 'వార్ 2' పై ఇంట్రెస్టింగ్ బజ్ !

'ఎన్టీఆర్ - హృతిక్ రోషన్' కలయికలో రాబోతున్న మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్ 'వార్ 2'. ఈ సినిమా ఆగస్టు 14, 2025న థియేటర్స్ లోకి రాబోతుంది. ఇప్పటికే, ఈ చిత్రం భారీ బజ్ ను సృష్టించింది. ఐతే, లేటెస్ట్ అప్ డేట్ ప్రకారం, హృతిక్ - ఎన్టీఆర్ ఇద్దరూ నటించిన మొదటి మోషన్ పోస్టర్ 2025 మే రెండవ వారంలో విడుదల కానుంది. ఈ వార్తకు సంబంధించి అధికారిక అప్ డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కాగా, మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్స్ లో 'వార్ 2' ఫస్ట్ ప్లేస్ లో ఉంటుంది. పైగా ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ కలయిక అనగానే ఆడియన్స్ లో కూడా భారీగా అంచనాలు పెరిగిపోయాయి. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర పై ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే.

నిర్మాత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తోంది. 90% చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.



## అక్షర్ పటేల్‌కు రూ.12 లక్షల జరిమానా

ఐపీఎల్-2025లో ఆదివారం అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో 12 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. అయితే ఓటమి బాధలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్కు భారీ షాక్ తగిలింది. అక్షర్కు ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ భారీ జరిమానా



విధించింది. ముంబైతో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నిర్ణీ సమయంలో పూర్తి ఓవర్ల కోటా పూర్తి చేయడంలో విఫలమైంది. ఈ సీజన్లో తొలిసారి ఢిల్లీ స్లో ఓవర్ రేట్ నమోదు చేయడంతో... ఐపీఎల్ నియమావళి ప్రకారం ఆ జట్టు కెప్టెన్ అయిన అక్షర్ పటేల్ రూ. 12 లక్షలు జరిమానా విధించారు.

'ఢిల్లీ క్యాపిటల్స్ సారథి అక్షర్ పటేల్కు జరిమనా విధించాం. అరుణ్ జైట్లీ స్టేడియంలో ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో స్లో ఓవర్ రేట్ను కొనసాగించినందుకు ఈ నిర్ణయం తీసుకున్నాము. ఆర్టికల్ 2.22 ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం అక్షర్ కు రూ. 12 లక్షలు జరిమానా విధించాం'' అని ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్లో 'స్లో ఓవర్ రేట్' కారణంగా జరిమానా ఎదుర్కొన్న ఆరో కెప్టెన్ అక్షర్ పటేల్ కావడం గమనార్హం. ఈ జాబితాలో సంజూ శాంసన్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, రజత్ పాటిదార్ ఉన్నారు.

కాగా ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. ముంబై బ్యాటర్లలో తిలక్ వర్మ(59) టాప్ స్కోరర్గా నిలవగా.. ర్యాన్ రికెల్టన్(41), సూర్యకుమార్(40), నమాన్ ధీర్(38) పరుగులతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ రెండు వికెట్లు పడగొట్టగా.. ముఖేష్ కుమార్ ఓ వికెట్ సాధించారు. అనంతరం 206 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. ఢిల్లీ 19 ఓవర్లో వరుసగా మూడు రనౌట్లు అయి మ్యాచ్ను చేజార్చుకుంది.

## గొప్ప మనసు చాటుకున్న తాప్సీ !

గ్లామర్ బ్యూటీ తాప్సీ చాలా బోల్ గా ఉంటుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడుతుంది. తాజాగా హీరోయిన్ తాప్సీ గొప్ప మనసు చాటుకున్నారు. వేసవి కాలం కావడంతో ఎండలకు అల్లాడిపోతున్న పేదలకు ఫ్యాన్లు, కూలర్లు ఉచితంగా ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్



గా మారింది. తన భర్త మథియాస్ బోతో కలిసి తాప్సీ పేదల ఇళ్లకు వెళ్లి మరీ వాటిని పంచారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతుంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు తాప్సీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాప్సీ గ్రేట్ అంటూ నెటిజన్లు ఆమెను పొగుడుతున్నారు. ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన తాప్సీ. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లి అక్కడ కూడా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. గ్లామర్ విషయంలో కానీ.. ఫిట్ నెస్ విషయంలో కానీ 'తాప్సీ పన్ను' ఏ స్టార్ హీరోయిన్ కి తక్కువ కాదు. అందుకే, ఇండస్ట్రీలో తాప్సీ పన్నుకి ఆఫర్లు రోజురోజుకు పెరుగుతున్నాయి.



## ప్రభాస్

### ఈ కాస్ట్లీ కటౌట్ కోసం అభిమానులు వెయిటింగ్..!

ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో కాస్ట్ లీ కటౌట్ ఎవరిదంటే అందరూ చెప్పే మాట అగ్ర కథానాయకుడు ప్రభాస్. ఎందుకంటే వరుస పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న 'డార్లింగ్' డేట్స్ కోసం చాలా మంది దర్శక-నిర్మాతలు వేచి చూస్తున్నారు. ఇప్పటికే ఆయన ఒప్పుకొన్న ప్రాజెక్టుల విలువ వందల కోట్లు. ప్రభాస్ మూవీ కోసం వేచి చూస్తున్న అభిమానులకు మాత్రం ఒకింత నిరాశే ఎదురవుతోంది. కారణం క్రేజీ సినిమాలన్నీ ఆలస్యమవుతున్నాయి. గత డిసెంబరులో ప్రభాస్ కాలికి స్వల్ప గాయమైన సంగతి తెలిసిందే. వైద్యుల సూచన మేరకు కొన్నిరోజులు విశ్రాంతి తీసుకున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో కొంత షెడ్యూల్ పూర్తి చేసి, కాలి గాయం చికిత్స నిమిత్తం ఇటలీ వెళ్లినట్లు సినీ వర్గాలు తెలిపాయి. గాయం పూర్తిగా నయం కావడానికి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఈ వేసవి కానుకగా విడుదల కావాల్సిన 'ది రాజాసాబ్' ప్రస్తుతానికి వాయిదా పడిన సంగతి తెలిసిందే. మారుతీ దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్ గా ఇది రూపొందుతోంది. ప్రభాస్ కు సంబంధించి కొన్ని సన్నివేశాల చిత్రీకరణ అలాగే ఉండిపోయింది. దీనికితోడు వీఎఫ్ఎక్స్ పనులు మరింత ఆలస్యమవుతున్నాయి. దీంతో దర్శకుడు మారుతి కొన్ని సన్నివేశాలకు మెరుగులు దిద్దే పనిలో ఉన్నారు. అయితే, ప్రభాస్ వస్తేగానీ, ఈ సినిమా ఒక కొలిక్కి రాదు. ఇక హనురాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడిక్ డ్రామా కూడా ప్రభాస్ కోసం వేచి చూస్తోంది. ఆయన నేపథ్యంలో వచ్చే కీలకమైన యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయాల్సి ఉంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసుకుని 'డార్లింగ్' రాక కోసం చిత్ర బృందం వేచి చూస్తోంది.

ఈ రెండు చిత్రాలతో పోలిస్తే, 'స్పిరిట్' పరిస్థితి ఇంకా కాస్త ఇబ్బందికరంగా ఉంది. దర్శకుడు సందీప్రెడ్డి వంగా ఇప్పటికే స్క్రిప్ట్ లాక్ చేసుకుని, కూర్చొన్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగి ఉంటే, ఈపాటికే చిత్రీకరణ మొదలు పెట్టాల్సి ఉంది. అయితే, సందీప్ డిమాండ్ వేరే ఉంది. ప్రభాస్ కు సంబంధించి ఆయన ఒకేసారి డేట్స్, అది కూడా ఎక్కువగా ఇవ్వమని అడుగుతున్నారట. దీంతో ఈ ప్రాజెక్ట్ అంతకంతకూ ఆలస్యమవుతోంది. ప్రస్తుతం సందీప్ లొకేషన్ లపై దృష్టి పెట్టారు. ఇందులో మలయాళీ నటుడు మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తారని టాక్ వినిపిస్తోంది. ఇది ఎంతవరకూ నిజమో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

'రాజాసాబ్' ఓ కొలిక్కి వస్తేగానీ ప్రభాస్ ఈ మూవీ కోసం అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ఈ మూడు పూర్తయితే 'కల్కి2' కోసం ప్రభాస్ రంగంలోకి దిగాల్సి ఉంది. ఈ ఏడాది చివరి నాటికి మూవీని పట్టాలెక్కించాలని దర్శకుడు నాగ్ అశ్విన్ భావిస్తున్నారు. మరోవైపు ఎన్టీఆర్ తో సినిమా పూర్తి చేసుకుని ప్రశాంత్ నీల్ రెడీ ఉంటారు. 'సలార్2: శౌర్యంగ పర్వం' షురూ చేస్తారు. వీటన్నింటి మధ్యలో ప్రభాస్ కీలక పాత్రలో ప్రశాంత్ వర్మ ఓ సినిమా తీసే అవకాశం ఉంది. అదే 'బ్రహ్మ రాక్షస్'. హోంబాలే ఫిలమ్స్ దీన్ని నిర్మించనుంది. ఇప్పటికే ప్రభాస్ కు సంబంధించిన లుక్ టెస్ట్ జరిగిందట. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదీ ప్రభాస్ సినిమాల లైనప్.. వాటి లేటెస్ట్ అప్డేట్..!



## ఎన్టీఆర్ 'డ్రాగన్'లో ఓ స్పెషల్ రోల్?

ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఐతే, తాజాగా ఈ సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రోల్ కోసం ఓ బాలీవుడ్ స్టార్ హీరోని ఎంపిక చేయాలని ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నాడట. ఆ హీరో బాలీవుడ్ హీరో రణ్ వీర్ సింగ్ అని టాక్ నడుస్తోంది. ఓ పోలీస్ పాత్రలో రణ్ వీర్ సింగ్ కనిపించబోతున్నాడని తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి.

ఇక ఈ మూవీ టైటిల్ 'డ్రాగన్' అని ప్రచారంలో ఉంది. ఐతే, 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆరట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## AI తో అదరగొట్టేసిన 'మాస్ జాతర' ఎనర్జిటిక్ ఫస్ట్ సింగిల్..!



మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ స్టార్ హీరో రవితేజ హీరోగా అంతే ఎనర్జిటిక్ యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా యువ దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న అవైటెడ్ సినిమానే మాస్ జాతర. రవితేజకి కలిసొచ్చిన మాస్ ఎంటర్టైనర్ జానర్లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఆల్రెడీ మంచి హైప్ ఉంది.

ఇక దీనికి తగ్గట్టుగా ఇపుడు వదిలిన ఫస్ట్ సింగిల్ కూడా విన్న వెంటనే సూపర్ హిట్ అని చెప్పడంలో డౌట్ లేదు. సంగీత దర్శకుడు భీమ్స్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో మ్యాజిక్ చేసాడని చెప్పాలి. దివంగత సంగీత దర్శకుడు చక్రి మ్యూజిక్ కానీ తన వాయిస్ గాని ఎంత స్పెషల్ అని అందరికీ తెలిసిందే. మరి తన వాయిస్ తో ట్రై చేసిన ఈ ఫస్ట్ సింగిల్ అదిరిపోయింది అని చెప్పాలి. వీటితో పాటుగా రవితేజ ఎనర్జీ ఇందులో బిగ్గెస్ట్ హైలైట్. మధ్యలో ఇడియట్ ట్యూన్ కి రవితేజ అలా స్టెప్పేస్తుంటే మళ్ళీ పాత రోజుల్లోకి వెళ్లినట్టు అనిపిస్తుంది. దీనితో పాటుగా శ్రీలీల కూడా మరోసారి రవితేజతో అంతే ఎనర్జిటిక్ గా కనిపిస్తుంది. మొత్తానికి మాత్రం ఈ సాంగ్ తో మేకర్స్ ఫస్ట్ చార్ట్ బస్టర్ ని కొట్టేశారని చెప్పవచ్చు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.